## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:247 | మంగళవారం ఏప్రిల్ 7, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## కాంగ్రెస్ ఎప్పటినుంచో పాక్ పాట పాడుతోంది: మోదీ



కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌తో సంబంధాలు నెరుపుతున్నట్టు దేశ ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు గుప్పించారు. అస్సాంలో జరిగిన ఎలక్షన్ ర్యాలీలో పాల్గొన్న మోదీ దేశ భద్రతపై ప్రతిపక్షం వ్యవహరిస్తోన్న తీరుకు ఇప్పటికే పలుమార్లు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని విమర్శించారు. "సిందూర్ సమయంలో కూడా కాంగ్రెస్ పాక్ పాటే పాడింది. ఈ సంబంధం ఇప్పటిది కాదు.. ఎప్పటి నుంచో సాగుతోంది. ఇది జాతీయ భద్రతను తీవ్రంగా దెబ్బతీస్తోంది" అని మోదీ పేర్కొన్నారు. పేజి 2లో ▶

- జాతీయ భద్రత: దేశ భద్రత విషయంలో ప్రతిపక్షాల తీరు వల్ల గతంలో భారత్ భారీ మూల్యం చెల్లించుకుందని ఆయన పేర్కొన్నారు.
- సుదీర్ఘ సంబంధం: కాంగ్రెస్ పాక్ అనుకూల ధోరణి ఇప్పటిది కాదని, అది జాతీయ భద్రతను దెబ్బతీస్తోందని విమర్శించారు.
- ప్రెస్ కాన్ఫరెన్స్‌లు: కాంగ్రెస్ నేతలు పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ నిర్వహించిన ప్రెస్ మీట్‌ల సమాచారం పాక్ సోషల్ మీడియా నుంచి సేకరించినట్లు ఆయన ఆరోపించారు.
- ఎన్నికలపై ప్రభావం: అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు పాకిస్థాన్ ఛానళ్లు 11 టాక్ షోలను నిర్వహించాయని, ప్రతి షో చివరలో కాంగ్రెస్ గెలవాలని కోరుకున్నారని ఆయన పేర్కొన్నారు.

## బంగ్లాదేశ్ సరిహద్దు జలాల్లోకి మొసళ్లు.. పాములు :



2లో..

# ఆంక్షలు ఎత్తివేయగానే..

## జిల్లాల హద్దుల్లో మార్పు: సీఎం రేవంత్‌రెడ్డి

- కేంద్రం ఆంక్షలు: 2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లు ఆయన తెలిపారు.
- భవిష్యత్ ప్రణాళిక: కేంద్రం విధించిన ఈ ఆంక్షలు ఎత్తివేయగానే, ప్రజల కోరిక మేరకు రాష్ట్రంలో జిల్లాల హద్దుల మార్పు ప్రక్రియను చేపడతామని హామీ ఇచ్చారు.
- తుమ్మిడిహట్టి ప్రాజెక్టు: గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పక్కనపెట్టి జిల్లాకు అన్యాయం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టిని నిర్మించి గోదావరి నీటిని అందిస్తుందని చెప్పారు.



ఆదిలాబాద్: గత ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును పక్కనపెట్టి ఆదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్మించి ఆదిలాబాద్ జిల్లాలో గోదావరి నీళ్లు పారిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని, ఈ జిల్లాను పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. త్వరలోనే జిల్లాకు యూనివర్సిటీ మంజూరు చేసి శంకుస్థాపన చేస్తామన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు.
" ఆదిలాబాద్ జిల్లా ప్రజలు అమాయకులేకాదు. నిరంకుశత్వం మీద పోరాడిన వీరులు. కుమురంభీం వంటి ఆదివాసీ వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడారు. పేజి 2లో ▶

# ప్రజల సంక్షేమం తప్ప..

## వ్యక్తిగత ప్రయోజనాలు లేవు: భట్టి విక్రమార్క



- రుణమాఫీ: ఒకే విడతలో రూ. 22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేసి రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేశామన్నారు.
- ఇందిరమ్మ ఇళ్లు: ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున, మొదటి ఏడాదిలోనే రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

2లో

## పండ్ల మార్కెట్ భూముల మీద రేవంత్‌రెడ్డి కన్ను:



సీఎంపై ఆరోపణ: కోహెడ పండ్ల మార్కెట్ భూములపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కన్ను పడిందని, ఎక్కడ ఖరీదైన భూములున్నా వాటిని అమ్మేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. 2లో

## పాతబస్తీలో ఒక రూల్.. ఇతర ప్రాంతాల్లో మరొకటా?:



2లో

## బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ఊపిరితిత్తులు.. గ్రీన్‌ఛానెల్ ఏర్పాటు



హైదరాబాద్: ఓ వ్యక్తికి అత్యవసరంగా అమర్చేందుకు వైద్య బృందం బెంగళూరు నుంచి సికింద్రాబాద్‌కు ఊపిరితిత్తులు తీసుకొస్తున్నారు. 2లో

# బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

### మాజీ ఐపిఎస్ డిటి నాయక్‌తో కవిత భేటీ



ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ప్రకటించబోతున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అందుకు తగినట్లుగా వ్యూహాలు రచిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మేరకు ఇటీవల సింగరేణి కార్మికులతో భేటీ అవ్వగా తాజాగా సోమవారం బంజారా నేతలను కలిశారు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో కవిత భేటీ అయ్యారు. పేజి 2లో ▶

# 'సిమ్ స్వాపింగ్'తో జాగ్రత్త..

## ఈ మోసాల్ని గుర్తించడం ఎలా?



2లో

## వివాహేతర సంబంధం.. భార్యను హత్య చేసిన భర్త

వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందన్న ఆగ్రహంతో భార్యను భర్త హత్య చేశాడు.



2లో

## శివాలయంలో హుండీ లెక్కింపు





**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్న పేట రాజరాజేశ్వర స్వామి శివుడు కొలువుదీరిన రాజన్నపేటలో శివాలయంలో ప్రతిరోజు భక్తులు తరలివస్తారు రాజరాజేశ్వర స్వామి వెలిసిన రాజన్నపేటలో ప్రతి సంవత్సరం ఘనంగా వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా గ్రామస్తులు జరుపుతారు ఈరోజు రాజరాజేశ్వర స్వామి ప్రసిద్ధిగాంచిన రాజన్నపేటలో హుండీ లెక్కింపు చేయడం జరిగింది గ్రామస్తులు పాల్గొన్నారు శివయ్య రాజన్నపేట గ్రామ ప్రజలను అందరినీ చల్లగా చూడాలని శివయ్యకు ప్రతిరోజు అర్చనలతో భజన కీర్తనలతో శివయ్యను వేడుకుంటారు

## ఎవరికీ సబార్డినేట్‌ని కాదు

పశ్చాత్తాపం--ప్రాయశ్చిత్తం... ఈ రెండూ మనుషులకు ఎప్పుడో ఒకప్పుడు అనుభవంలోకి వస్తాయి. మనిషన్నాక ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక తప్పు చేయకుండా ఉండడు. అయితే, తప్పు చేస్తున్నామని గుర్తించి అటువంటి తప్పులను మళ్లీ చేయకుండా... పశ్చాత్తాపం చెంది ప్రాయశ్చిత్తం చేసుకొనే వాళ్లు మనిషిగా నిలుస్తారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఇద్దరు రష్యన్ మహిళలతో గతంలో అక్రమ సంబంధం నెరిపారు. ఇందుకు ఆయన తర్వాత పశ్చాత్తాపం చెందారు. తన సంపదలో సింహభాగాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయించి ప్రాయశ్చిత్తం చేసుకుంటున్నారు కూడా! మన దేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో తప్పులు చేసిన, చేస్తున్న రాజకీయ నాయకులు ఇందుకు భిన్నంగా బుకాయిస్తున్నారు. చేసిన తప్పు ఒప్పుకొని చెంపలేసుకోకుండా రాజకీయ ఎత్తుగడలతో రచ్చ సృష్టిస్తున్నారు. తిరుమలలో లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడటంతో ప్రారంభమైన తప్పులు ఎన్నెన్నో మలుపులు తిరుగుతున్నాయి. ఈ క్రమంలో లడ్డూనే కాదు-- మతాన్ని కూడా కల్తీ చేస్తున్నారు. తిరుమల లడ్డూకు కల్తీ నెయ్యి వాడటం సత్యం. ఈ తప్పునకు నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యక్షంగా కారకుడు కాకపోవచ్చు. అయితే తన హయాంలో ఆ దేవదేవుడికి అపచారం జరిగినందుకు పశ్చాత్తాపం చెంది, సారీ చెప్పి ఉంటే వివాదం అంతటితో ముగిసేది. జగన్ అండ్ కో అలా చేయకుండా ఎదురుదాడికి దిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ సంస్థనూ వివాదంలోకి లాగింది. తిరుమలకు నెయ్యి సరఫరా చేసిన సంస్థలలో ఒకటైన ఇందాపూర్ డెయిరీలో హెరిటేజ్ కూడా నెయ్యి ఉత్పత్తి చేసిందని ఆరోపించారు. దీంతో హెరిటేజ్ సంస్థ షేర్ల ధర క్షీణించిందని సంబరపడుతున్నారు. హెరిటేజ్ సంస్థ ప్రైవేట్ కంపెనీ. కాకపోతే అది పబ్లిక్ లిమిటెడ్. షేర్ల ధరలు క్షీణిస్తే ఆ కంపెనీ ప్రమోటర్లకంటే ఆ కంపెనీ షేర్లు కొనుగోలు చేసిన మదుపరులే ఎక్కువగా నష్టపోతారు. ఈ మాత్రం ఇంగితం కూడా లేకుండా హెరిటేజ్‌పై దాడిని ఉధృతం చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడటానికీ హెరిటేజ్‌కూ ఏమి సంబంధం? కోట్లాది మంది భక్తుల మనోభావాలతో ఆడుకున్నందుకు క్షమాపణలు చెప్పాల్సిందిపోయి ఒక ప్రైవేట్ కంపెనీపై దాడిని కేంద్రీకరించి పైశాచిక ఆనందం పొందారు. ఈ వ్యవహారంపై శాసన మండలిలో కూడా రచ్చ జరిగింది. ఈ సందర్భంగా మతం తెర మీదకు వచ్చింది. కల్తీ నెయ్యి వ్యవహారం కారణంగా హిందువుల మనోభావాలు దెబ్బతిన్నందున వారంతా జగన్‌రెడ్డికి వ్యతిరేకమవుతారన్న భావన వైసీపీ నాయకుల్లో ఏర్పడినట్టుగా ఉంది. అంతే, కొత్తగా మతం పుచ్చుకున్నవాడికి నామాలు ఎక్కువ అన్నట్టుగా జగన్‌రెడ్డితో సహా ఆ పార్టీ నాయకులు హిందూ మతంపై అంతకు ముందులేని ప్రేమ కనబరచటం మొదలుపెట్టారు. కడపలో పునరుద్ధరించిన దేవాలయాలలో జగన్‌రెడ్డి ప్రత్యేకంగా పూజలు చేయడం చూశాం. 2019 ఎన్నికలకు ముందు కూడా స్వరూపానంద స్వామి చొరవతో జగన్‌రెడ్డి గంగా నదిలో స్నానం ఆచరించారు.

నాలుగు తరాలుగా..

జగన్‌రెడ్డి కుటుంబం నాలుగు తరాలుగా క్రైస్తవ మతాన్ని ఆచరిస్తోంది. ఇది జగన్‌రెడ్డి ముత్తాత వెంకటరెడ్డితో మొదలైంది. తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖరరెడ్డి, ఇప్పుడు జగన్‌రెడ్డి కూడా అదే మతాన్ని ఆచరిస్తున్నారు. మతం అనేది వ్యక్తిగత స్వేచ్ఛ. ఎవరైనా ఏ మతాన్నయినా స్వీకరించి ఆచరించవచ్చు. జగన్‌రెడ్డి క్రైస్తవ మతాన్ని ఆచరిస్తుంటే ఆక్షేపించవలసింది ఏమీ లేదు. అయితే, ఇప్పుడు ఇది రాజకీయంతో ముడిపడి ఉన్నందున హిందూ మతమన్నా తనకు గౌరవం అని చాటి చెప్పుకోవడానికి ఆయన ప్రయత్నాలు మొదలు పెట్టారు. క్రైస్తవుడయినందునే జగన్‌రెడ్డి తన హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వాడినా పట్టించుకోలేదని కూటమి నాయకులు ప్రచారం చేయడం మొదలెట్టారు. ఈ ప్రచారం వల్ల హిందువులు తనకు దూరమవుతారన్న భయంతో జగన్మోహన్‌రెడ్డి గుళ్లూ గోపురాలు తిరగడం మొదలెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో మత మార్పిడి చేసుకొని క్రైస్తవులైనవారు హిందూ దేవాలయాలకు వెళ్లరు. తీర్థప్రసాదాలు కూడా ముట్టరు. జగన్‌రెడ్డి రాజకీయాల్లో ఉన్నందున గుళ్లూ గోపురాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంతవరకు ఆయన క్రైస్తవ మతాన్ని ఆచరిస్తారని చాలా మందికి తెలియదు. ఆ మేరకు ఆయన జాగ్రత్తలు తీసుకున్నారు. జగన్‌రెడ్డి మాత్రం ఆ జాగ్రత్తలు తీసుకోలేకపోయారు. తను ఊరూరా నిర్మించుకున్న ప్యాలెస్‌లపై శిలువ గుర్తు వేయించుకున్నారు. అంతే కాదు, క్రైస్తవ మతం పుచ్చుకున్న ఇతరులు ఆయనకు ఓటు బ్యాంకుగా మారారు. ఈ నేపథ్యంలో కల్తీ నెయ్యి అంశం తెరమీదకు రావడం, దీని ఆధారంగా జగన్‌రెడ్డిని హిందూ వ్యతిరేకిగా ముద్రవేయడానికి కూటమి నాయకులు ప్రయత్నించడం జరుగుతోంది. దీంతో ఉలిక్కిపడిన వైసీపీ నాయకులు ఈ ప్రచారానికి విరుగుడుగా జగన్‌రెడ్డిని దేవాలయాలకు తిప్పడం మొదలెట్టారు. హెరిటేజ్ సంస్థను వివాదంలోకి లాగారు. ఈ క్రమంలో మతాన్ని కూడా కల్తీ చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు శాసనమండలిలో మాట్లాడుతూ జగన్‌రెడ్డితో పాటు శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు కూడా క్రైస్తవులే అని అన్నారు. దీంతో ఉలిక్కిపడిన చైర్మన్ మోషేన్ రాజు 'నేను క్రైస్తవుడిని కాదు, హిందువునే' అని చైర్మన్ స్థానంలో కూర్చొని మరీ ప్రకటించుకున్నారు. వాస్తవానికి ఆయన క్రైస్తవాన్ని ఆచరిస్తారు. చర్చిలకు మాత్రమే వెళ్లి ప్రార్థనలు చేస్తారు. ఆయన దేవాలయాలకు వెళ్లి పూజలు చేసిన దాఖలాలు లేవు. 'ఏసు ప్రభువు మాత్రమే నిజమైన దేవుడు' అని ఆయన స్వయంగా చెప్పిన మాటలు ప్రచారంలోకి వచ్చాయి. క్రైస్తవ మతాన్ని ఆచరించడం నేరం కానప్పుడు మోషేన్ రాజు తాను హిందువునని ఎందుకు చెప్పుకొన్నట్టు? ఇందుకు కారణం లేకపోలేదు. దళితులు తాము క్రైస్తవులమని ప్రకటించుకుంటే రిజర్వేషన్ల కోటాలో బీసీలుగా పరిగణించబడతారు. దళిత కోటాను కోల్పోతారు. ఈ కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో క్రైస్తవులుగా మారిన దళితులలో అత్యధికులు రికార్డుల ప్రకారం హిందువులుగానే కొనసాగుతున్నారు. మోషేన్ రాజు కూడా ఈ కారణంగానే తాను హిందువును అని సభా సాక్షిగా చెప్పుకొని ఉంటారు. మొత్తం మీద మతాన్ని కూడా కల్తీ చేశారు.

# కాంగ్రెస్ ఎప్పటినుంచో పాక్ పాట పాడుతోంది: మోదీ

మొదటి పేజీ తరువాయి

**పాక్ 11 టాక్ షోలు**

"నిన్న పవన్ ఖేరా, గౌరవ్ గొగోయ్ ఢిల్లీలో, గువాహటిలో రెండు ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించారు. అయితే ఆ కాన్ఫరెన్స్‌కి సంబంధించిన మొత్తం సమాచారాన్ని పాక్ సామాజిక మాధ్యమాల నుంచి తీసుకున్నట్టు గుర్తించాం. అస్సాం ఎన్నికలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాకిస్థాన్ ఛానల్ 11 టాక్ షోలను నిర్వహించింది. ఇలా ఇంతకు ముందెప్పుడూ జరగలేదు. ప్రతి షోలోనూ చివరకు కాంగ్రెస్ గెలవాలని చెబుతూ ముగించారు. నిన్న జరిగిన కాన్ఫరెన్స్‌లో పాక్ జోక్యం స్పష్టంగా వెల్లడైంది" అని అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ పేర్కొన్నారు.

**తప్పుడు ఆరోపణలపై సీఎం భార్య కేసు**

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ సతీమణి రిణికి భూయాన్ శర్మకు 3 దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయని, దీంతోపాటు ఆమె ఆస్తులను ఆయన అఫిడవిట్‌లో వెల్లడించకుండా దాచిపెట్టారని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. "సాక్ష్యం లేకుండా తప్పుడు ఆరోపణలు చేసినప్పుడు కేసు నమోదు చేయొచ్చు. ఎన్నికల సమయంలో ప్రజలను ప్రభావితం చేసేందుకే ఇలాంటి విమర్శలు చేశారు. దానికి శిక్ష అనుభవించక తప్పదు. నిన్న నా భార్య తనపై వచ్చిన ఆరోపణలపై కేసు పెట్టింది. పోలీసులు చట్టం ప్రకారం దీనిపై చర్యలు తీసుకుంటారనే భావిస్తున్నాను. అస్సాం పోలీసులు ఇంతకుముందే పాస్‌పోర్ట్‌ల విషయంలో దర్యాప్తు చేశారు. దుబాయి పాస్‌పోర్టు ఫేక్ అని తేలినట్టు దుబాయి అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. మిగతా దేశాల రిపోర్టులు మరో రెండ్రోజుల్లో రావొచ్చు" అని హిమంత బిశ్వ శర్మ వివరించారు.

# బంగ్లాదేశ్ సరిహద్దు జలాల్లోకి మొసళ్లు.. పాములు :

మొదటి పేజీ తరువాయి

సరిహద్దు వద్ద చొరబాటుదారులకు, నేర కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు బీఎస్ఎఫ్ సరికొత్త ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ సరిహద్దు లో కీలకమైన నదీ పరివాహక ప్రాంతాల్లోకి పాములు, మొసళ్లను వదలాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఈ ప్రతిపాదన ఎంతవరకు సాధ్యమో పరిశీలించాలని బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ తన ప్రాంతీయ కేంద్రాలకు ప్రతిపాదనలు పంపిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

ఈ ప్రతిపాదనల వెనక కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఆదేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. "ఈ ఆలోచన ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. దీని అమలులో అనేక సవాళ్లు ఉన్నాయి. పాములు, మొసళ్లను తొలుత సేకరించాలి. నదీతీర ప్రాంత ప్రజలపై వాటి ప్రభావం ఎలా ఉంటుందనేది అధ్యయనం చేయాలి" అని సంబంధిత అధికారిని ఉటంకిస్తూ మీడియా కథనాలు వెల్లడించాయి. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌తో భారత్‌కున్న సరిహద్దు వద్ద రక్షణపరంగా ప్రధాన బాధ్యత బీఎస్ఎఫ్‌దే. దేశ తూర్పు సరిహద్దు వెంబడి(బంగ్లాదేశ్ వైపు) స్మగ్లింగ్, చొరబాటు కార్యకలాపాలపై కేంద్రం ఆందోళన వ్యక్తం చేస్తోంది. వాటికి చెక్ పెట్టేందుకు పలు ఆలోచనలు చేస్తున్నప్పటికీ.. ఈ ప్రాంతానికి ఎప్పుడూ వరద ముప్పు పొంచి ఉంటుంది. దాంతో ఫెన్సింగ్ వేయడం క్లిష్టంగా మారింది. మరోవైపు అక్కడ జనసాంద్రతా అధికమే. ఫెన్సింగ్‌కు ప్రత్యామ్నాయంగా సరీసృపాలను ఉంచాలన్న ఆలోచన ఉన్నప్పటికీ.. సరిహద్దుకు ఇరువైపులా నివసించే ప్రజలకు అవి ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. వరదల సమయంలో అవి జనావాసాలకు కొట్టుకొచ్చే ప్రమాదం ఉంది. ప్రస్తుతం ఈ అంశాలను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# 'సిమ్ స్వాపింగ్'తో జాగ్రత్త..

సైబర్ మోసాల పై ఎప్పటికప్పుడు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న తెలంగాణ సైబర్ క్రైం అధికారులు.. తాజాగా పెరుగుతోన్న సిమ్ స్వాపింగ్ మోసాలపై అప్రమత్తం చేస్తున్నారు. ఈ మోసంలో సైబర్ కేటుగాళ్లు తాము చోరీ చేసిన వ్యక్తిగత సమాచారంతో బాధితుడి పేరుతో నకిలీ సిమ్ కార్డును అక్రమంగా పొంది బ్యాంకు ఖాతాలను లూటీ చేస్తున్నారని హెచ్చరించారు. సిమ్ యాక్టివేట్ అయిన తర్వాత ఓటీపీలు, బ్యాంక్ అలర్ట్‌లు, రహస్య సమాచారాన్ని పొంది దుర్వినియోగానికి పాల్పడతారని పేర్కొన్నారు. అందువల్ల ఈ తరహా మోసాలపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత, ఆర్థికపరమైన వివరాలను షేర్ చేసుకోవద్దని సూచిస్తున్నారు.

### ఈ మోసం ఎలా జరుగుతుంది?

పర్సనల్ డేటా చోరీ: సైబర్ నేరగాళ్లు ఫిషింగ్ కాల్స్, నకిలీ లింక్‌లు, డేటా లీక్‌లు, సోషల్ మీడియా ద్వారా వ్యక్తుల వివరాలను సేకరిస్తారు.

తాము నిజమైన యూజర్‌గా నటిస్తూ సంబంధిత మొబైల్ సేవా సంస్థలను సంప్రదించి సిమ్ రీప్లేస్‌మెంట్ కోసం అభ్యర్థిస్తారు.

సిమ్ డీయాక్టివేషన్: దీంతో బాధితుడి అసలు సిమ్ అకస్మాత్తుగా పనిచేయడం ఆగిపోతుంది.

డూప్లికేట్‌సిమ్ యాక్టివేషన్: ఇదే అదునుగా నేరస్థులు బాధితుడి నంబర్‌కు సంబంధించిన కొత్త సిమ్‌ని యాక్టివేట్ చేస్తాడు

బ్యాంకు ఖాతాల యాక్సెస్: వ్యక్తి కొత్త సిమ్‌కు వచ్చిన ఓటీపీలను ఉపయోగించి బ్యాంక్ పాస్‌వర్డ్‌లను రీసెట్ చేస్తారు. యూపీఐ/నెట్‌బ్యాంకింగ్ యాక్సెస్ పొంది డబ్బులు బదిలీ చేస్తారు.

హెచ్చరిక సంకేతాలివే..

అకస్మాత్తుగా మొబైల్ నెట్‌వర్క్ కోల్పోవడం

ఓటీపీలు లేదా బ్యాంకు అలర్ట్‌లు అందకపోవడం

అనధికారిక లావాదేవీలు

బ్యాంకు/ఈ-మెయిల్ ఖాతాలకు యాక్సెస్ పొందలేకపోవడం

ఏం చేయాలి?

సిగ్నల్ కోల్పోతే వెంటనే మీ టెలికాం ఆపరేటర్‌ని సంప్రదించండి.

ఓటీపీలు, పిన్ నంబర్లు, ఆధార్, బ్యాంకు వివరాలను ఎవరితోనూ షేర్ చేయొద్దు

బ్యాంక్/టెలికాం పేరుతో వచ్చే నకిలీ కాల్స్‌ను నమ్మకండి

ఆర్థిక లావాదేవీలకు ఎస్ఎమ్ఎస్/ఈ-మెయిల్ అలర్ట్స్‌ను యాక్టివేట్ చేయండి

బలమైన పాస్‌వర్డ్స్ ఉపయోగించి రెండు-దశల ధ్రువీకరణ పెట్టుకోండి.

అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకండి. మీకు తెలియని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయొద్దు.

స్క్రీన్‌షాట్లు, ఎస్ఎమ్ఎస్‌లు, లావాదేవీ వివరాలను సాక్ష్యాలుగా భద్రపరచండి.

ఇలాంటి మోసాల గురించి 1930 (నేషనల్ సైబర్ క్రైం హెల్ప్‌లైన్)కి కాల్ చేయండి. లేదా http://cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయండి. అలాగే, మీ బ్యాంకుకు సైతం వెంటనే సమాచారం ఇచ్చి ట్రాన్సాక్షన్లను నిలిపివేయాలని చెప్పండి.

## పాతబస్తీలో ఒక రూల్.. ఇతర ప్రాంతాల్లో మరొకటా?:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పశ్చిమబెంగాల్‌లో సీఎం మమతా బెనర్జీ పాలన వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. చొరబాటుదార్ల ఓట్లతో గెలవాలని ఆమె కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లోని బెంగాలీలతో బండి సంజయ్ సమావేశమయ్యారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో భాజపాకు ఓటు వేయాలని కోరారు."బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మమత రెడ్ కార్పెట్ పరుస్తున్నారు. పాతబస్తీలోనూ బెంగాలీ కుటుంబాలు ఉండలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వేలాది మంది హైదరాబాద్ వచ్చారు. రోహింగ్యాలకు రేషన్ కార్డులు, ఓటర్ కార్డులిచ్చి రెడ్ కార్పెట్ పరిచారు. పాతబస్తీలో అక్రమ నిర్మాణాలను కూల్చేందుకు వెళ్లిన జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసులపై మజ్లిస్ ఎమ్మెల్సీ, నాయకులు అడ్డుకొని దౌర్జన్యం చేసినా చర్యలు తీసుకోలేదు. ఆ పార్టీతో సీఎం రేవంత్‌రెడ్డి అంటకాగుతున్నారు. హైడ్రా పేరుతో ఇళ్లు కూలుస్తుంటే.. అడ్డుకున్న భాజపా కార్యకర్తలపై, పేదలపై లాఠీ ఛార్జ్ చేసి కేసులు పెట్టారు. పాతబస్తీలో మాత్రం అక్రమ నిర్మాణాలు కూలుస్తున్న అధికారులపై దాడులు చేస్తున్నా కనీసం

# ఆంక్షలు ఎత్తివేయగానే..

## జిల్లాల హద్దుల్లో మార్పు: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్ జిల్లాకు ఆధునిక విద్య, వైద్యం వంటి సదుపాయాలు ఇంకా దక్కలేదు. ఎన్నో ఒత్తిళ్లు, బెదిరింపులు తట్టుకొని కాంగ్రెస్ కార్యకర్తలు పోరాడారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను శత్రువులుగా చూసే ప్రభుత్వం కాదు ఇది. గతంలో సీఎం వస్తుంటే.. ప్రతిపక్ష నేతలను అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా.. అన్ని నియోజకవర్గాలకు నిధులు ఇస్తున్నాం. అభివృద్ధి పనుల కార్యక్రమానికి విపక్ష ఎమ్మెల్యేలను కూడా పిలిచాం. బీఆర్ఎస్, భాజపా నేతలు మాకు రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే.. శత్రువులు కాదు.

2029 వరకు జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల హద్దులు మార్చవద్దని కేంద్రం చెప్పింది. కేంద్రం ఆంక్షలు ఎత్తివేయగానే.. ప్రజల ఆకాంక్షల మేరకు హద్దులు మారుస్తాం. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లను పేదల ఖాతాల్లో వేశాం. సన్నబియ్యంతో పేదల కడుపు నింపాలనే ఆలోచన గత పాలకులకు వచ్చిందా? రేషన్‌కార్డుదారులకు సన్నబియ్యం ఇస్తున్న రాష్ట్రం.. దేశంలో మరొకటి లేదు. యువత మత్తుబాట వదిలి.. మైదానాల బాట పట్టాలని ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం పెంచాలి.. పేదలకు పంచాలి అనే ఆశయంతో ఈ ప్రభుత్వం పని చేస్తోంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ప్రజల సంక్షేమం తప్ప..

## వ్యక్తిగత ప్రయోజనాలు లేవు: భట్టి విక్రమార్క

మొదటి పేజీ తరువాయి

ఆదిలాబాద్: అధికారంలోకి వచ్చేందుకు నేతలు ఎన్నో హామీలు ఇస్తుంటారని, కొందరు అధికారంలోకి రాగానే వాటిని మర్చిపోతారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తాము అలాంటివాళ్లం కాదన్నారు. తాను చేపట్టిన పీపుల్స్ మార్చ్‌కు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పిప్పిరిలో మొదలుపెట్టి ఖమ్మం వరకు పాదయాత్ర చేసినట్లు గుర్తు చేసుకున్నారు.

" పీపుల్స్ మార్చ్‌లో ఇచ్చిన హామీల అమలుపై జీవోలు జారీ చేశాం. ఇవాళే రూ.1,238 కోట్లతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశాం. ఒకే విడతలో రుణమాఫీ చేసి రూ.22,500 కోట్లను రైతుల ఖాతాల్లో వేశాం. ప్రతి నియోజకవర్గంలో పేదల కోసం 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశాం. తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం. ఇన్ని పథకాలు, హామీలు ఎలా అమలు చేయగలుగుతున్నారని ఇతర రాష్ట్రాల నేతలు అడుగుతున్నారు. ఈ రాష్ట్రంలో పుట్టడం అదృష్టంగా ప్రజలు భావించే పరిస్థితులు ఉండాలని భావించాం. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి వర్తించేలా రూ.5 లక్షలతో ఇందిరమ్మ బీమా పథకం తీసుకొచ్చాం. రైతు కుటుంబాల నుంచి వచ్చిన మాకు పేదల కష్టాలు, అవసరాలు తెలుసు. ప్రజల సంక్షేమం తప్ప.. మాకెవరికీ వ్యక్తిగత ప్రయోజనాలు లేవు" అని భట్టి విక్రమార్క అన్నారు.

# పండ్ల మార్కెట్ భూముల మీద రేవంత్‌రెడ్డి కన్ను:

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: హైదరాబాద్ శివారులోని కోహెడ పండ్ల మార్కెట్ భూములపై సీఎం రేవంత్‌రెడ్డి కన్ను పడిందని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఎక్కడ భూములున్నా వాటిని అమ్మేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా కోహెడ పండ్ల మార్కెట్ స్థలాన్ని హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వాలు రైతుల కోసమే పని చేయాలని.. దళారుల కోసం కాదన్నారు. గతంలో మార్కెట్‌కు భూసేకరణలో భాగంగా రూ.10 కోట్లు రైతులకు ఇప్పించామని, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఫ్రూట్ మార్కెట్ కట్టాలనుకున్నామన్నారు. రూ.వెయ్యి కోట్లతో డీపీఆర్ తయారు చేశామని, 100 ఏళ్లను దృష్టిలో పెట్టుకొని మార్కెట్‌కు రూపకల్పన చేశామని చెప్పారు.

# బంజారాలకు పార్టీలో తగిన ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లిన కవిత మర్యాద పూర్వకంగా వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తన కొత్త రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వాలని కవిత వారిని కోరారు. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే దానిపై వారితో కూలంకషంగా ఆమె చర్చించారు. ఆ సామాజిక వర్గానికి ఏం చేయాలో అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలో వారికి సముచిత అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంజారా ప్రముఖులంతా తాము ఏర్పాటు చేయబోయే పార్టీకి సలహాలు, సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారిని తమ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.

# బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ఊపిరితిత్తులు.. గ్రీన్‌ఛానెల్ ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

బెంగళూరు నుంచి ఎయిర్‌లిఫ్ట్ చేసి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి ప్రత్యేక అంబులెన్స్‌లో తరలించనున్నారు. దీని కోసం హైదరాబాద్ సిటీపోలీసులు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేశారు. ఈ మార్గంలో ప్రజలు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ, సకాలంలో అంబులెన్స్ చేరుకునేలా సహకరించాలని పోలీసులు కోరారు.

# వివాహేతర సంబంధం.. భార్యను హత్య చేసిన భర్త

మొదటి పేజీ తరువాయి

జహీరాబాద్: వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుందన్న ఆగ్రహంతో భార్యను భర్త హత్య చేశాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో చోటుచేసుకుంది. తన భార్య ప్రియుడితో కలిసి వెళ్లిపోయిందని.. భర్త జహీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మార్చి 30న పోలీసులు అదృశ్యం కేసు నమోదు చేశారు. ఆమె జడ్చర్లలో ప్రియుడితో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆమెను తీసుకొచ్చేందుకు పోలీసులతో పాటు భర్త వెళ్లాడు. అనంతరం కారులో తీసుకొస్తుండగా.. సదాశివపేట మండలం నందికంది వద్ద భార్యను గొంతు కోసి హత్య చేశాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రములో భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్బవా దినోత్సవ వేడుకలు

**•మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 06(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో సోమవారం బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మనందరికీ ఎంతో గర్వకారణమైన రోజు. ఏప్రిల్ 6, 1980న వికసించిన 'కమలం', నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించింది. ఈ శుభ సందర్భంగా మీ అందరికీ "బిజెపి ఆవిర్భావ దినోత్సవ" శుభాకాంక్షలు.

**పార్టీ పునాదులు చరిత్ర:**

మన పార్టీ కేవలం అధికారం కోసం పుట్టినది కాదు; దేశ సేవ కోసం, భారతీయ సంస్కృతిని కాపాడటం కోసం పుట్టినది. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు స్థాపించిన భారతీయ జనసంఘ్ సిద్ధాంతాలతో ప్రారంభమై, అటల్ బిహారీ వాజ్‌పేయి గారు మరియు ఎల్.కె. అద్వానీ గారి నాయకత్వంలో 1980లో బీజేపీగా రూపుదిద్దుకుంది. అప్పట్లో కేవలం 2 ఎంపీ స్థానాలతో ప్రారంభమైన మన ప్రయాణం, నేడు దేశవ్యాప్తంగా తిరుగులేని శక్తిగా ఎదిగింది.

**సిద్ధాంతం - అంత్యోదయ:**

దీన్ దయాళ్ ఉపాధ్యాయ 'అంత్యోదయ' సిద్ధాంతమే



మన మార్గదర్శి. అంటే, సమాజంలో చిట్టచివరి వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనేదే మన లక్ష్యం. "సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్" అనే నినాదంతో ప్రధాని నరేంద్ర మోదీ గారు దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు.

**చారిత్రాత్మక విజయాలు:**

గత కొన్నేళ్లుగా బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రను మార్చేశాయి:

ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్‌ను దేశంతో పూర్తిగా అనుసంధానం చేయడం.

అయోధ్యలో భవ్యమైన రామమందిర నిర్మాణం.

డిజిటల్ ఇండియా, స్వచ్ఛ భారత్ వంటి పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం.

**కార్యకర్తలే మన బలం:**

ఏ పార్టీకైనా కార్యకర్తలే వెన్నెముక. భావజాలం పట్ల అంకితభావంతో, ఎండనక వాననక దేశం కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితం. పార్టీ ఆదేశాలను పాటిస్తూ, పేద ప్రజల గొంతుకగా మనం నిలవాలి.

**ముగింపు:**

"దేశం మొదట, పార్టీ తర్వాత, స్వార్థం చివర" అనే సంకల్పంతో మనం ముందుకు సాగుదాం. బలమైన మరియు సురక్షితమైన భారత నిర్మాణంలో మనవంతు పాత్ర పోషిద్దాం.

**భారత్ మాతాకీ జై**

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యదర్శి ఎర్రగోళ్ల శ్రీనివాస్ యాదవ్. జిల్లా కౌన్సిల్ మెంబర్ మాజీ మండల అధ్యక్షుడు చిరంజీవి. సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య. జనగాని కిష్టయ్య. ఆడెపు శ్రీ వర్ధన్.పల్లెపాటి మధుకర్. ఠాగూర్ శామ్ సింగ్. చదిరం రాకేష్.తక్కళ్లపల్లి సంపత్ రావు. అంబీర్ శ్రీనివాస్. కోడం రమేష్. పేరిగు మధు. కొమ్మిడి నిరంజన్ రెడ్డి.సింగణబోయిన రాజు.చిర్ర శ్రీనివాస్. మాచర్ల తిరుపతి. కొలిపాక శ్రీను.మంతుర్తి సమ్మయ్య. సాతురి ప్రభాకర్.సంపత్ రావు. మధు. అల్లి కుమార్. చేరాల రంజిత్.హింగే దేవరావు. శ్రీనివాస్. బాబు.గొర్రె అరవింద్. పంద్రాల రాజయ్య. పోలు బిక్షపతి.మంతుర్తి తిరుపతి.గొర్రె ప్రవీణ్.మణికంఠ.తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.





**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వాపురం గ్రామపంచాయతీలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు కన్నెబోయిన మంగమ్మ , బెజ్జన బోయిన నాగమణి ఇళ్లను ప్రారంభించి అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న గృహ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అలాగే ప్రతి అర్హుడికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ మనిధర్, ఎంపీడీవో ముత్యాలరావు, హౌసింగ్ పీడీ రవీంద్రనాథ్, హౌసింగ్ ఏఈ ఉదయ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్, అధికారులు, మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ ఉపాధ్యక్షుడిగా జంగాల శ్రీరామ్ యాదవ్ నియామకం...

**•పదవులు పొందిన నాయకులకు నియామక పత్రాలు అందజేసిన మైనంపల్లి..**

**మల్కాజిగిరి06 ఏప్రిల్ (జన సముద్రం న్యూస్):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ)లో మల్కాజిగిరి నియోజకవర్గానికి చెందిన అల్వాల్, మల్కాజిగిరి ప్రాంతాల నుంచి మొత్తం 7 మంది నాయకులు కీలక పదవులు పొందారు. ఈ నియామకాలతో స్థానిక నాయకులకు ప్రాధాన్యం కల్పించడంపై పార్టీ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.

ఆదివారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ, పదవులు పొందిన నాయకులు పార్టీ ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ ప్రతిష్టను పెంచడం, పేద ప్రజలకు తమ వంతుగా సహాయం చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

డీసీసీ సభ్యులుగా నియమితులైన వారు,

పి. విఘ్నేశ్వర్ రెడ్డి -- ఉపాధ్యక్షుడు,

జంగాల శ్రీరామ్ యాదవ్ -- ఉపాధ్యక్షుడు,



సురేష్ కుమార్ సింగ్ -- ప్రధాన కార్యదర్శి,

బబిత -- ప్రధాన కార్యదర్శి,

ఎస్. పరమేష్ -- కార్యదర్శి,

కీర్తి గణేష్ -- కార్యదర్శి,

బ్రహ్మయ్య -- కార్యవర్గ సభ్యుడు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, కొత్తగా నియమితులైన సభ్యులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలంగా ముందుకు తీసుకెళ్లేందుకు సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నీరు పేదలకు ఇల్లు -- అశ్వాపురం పై ఎమ్మెల్యే పాయం ప్రత్యేక దృష్టి...

**•39 కుటుంబాలకు ఆర్థిక బలం -- కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ..**

**అశ్వాపురం అభివృద్ధికి హామీలు..**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అశ్వాపురం మండలంలోని రైతు వేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి -- షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 39 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 39,04,524 విలువైన చెక్కులను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల ఆడపడుచులకు వివాహ సమయంలో ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన కళ్యాణ లక్ష్మి -- షాది ముబారక్ పథకం ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అభివృద్ధి కార్యక్రమాలపై స్పందించిన ఆయన, మారెళ్ళ పాడు లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అంకితం చేస్తామని తెలిపారు. తుమ్మలచెరువును నింపి రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలోని చెరువులను పునరుద్ధరించి సాగుకు అనుకూలంగా మార్చి ప్రాంతాన్ని





సస్యశ్యామలం చేస్తామని అన్నారు.

మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా అభివృద్ధి చేసినట్లు పేర్కొన్న ఎమ్మెల్యే, వైద్య సదుపాయాలు పెరగడంతో ప్రజలు ఆసుపత్రిని అధికంగా వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, ప్రత్యేక వైద్య సేవలు గణనీయంగా పెరిగినట్లు చెప్పారు.ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని , ఆర్‌డబ్ల్యూఎస్, మండల అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.విద్యా రంగంలో కూడా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మిడ్‌డే మీల్స్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థుల హాజరు పెరిగిందన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పోషకాహారంతో కూడిన భోజనం, మిల్లెట్స్, స్నాక్స్ అందిస్తున్నామని చెప్పారు.అశ్వాపురం మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మండలంలోని 24 పంచాయతీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తామని, ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా, అశ్వాపురం కేంద్రంలో నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ స్థలాన్ని ఆర్ అండ్ బి శాఖకు కేటాయించి ఆర్ అండ్ బి శాఖ స్థలాన్ని టి జి ఎస్ ఆర్ టి సి కి కేటాయించి అశ్వాపురం ప్రధాన రహదారిపై బస్టాండ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండో విడతలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.ఏజెన్సీ ప్రాంతం కావడంతో ప్రత్యేకంగా అధిక ఇళ్లు కేటాయించేలా చర్యలుతీసుకుంటున్నామని వెల్లడించారు. కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులు ఇందిరమ్మ లబ్ధిదారులు మహిళలు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మనిధర్, ఎంపీడీవో ముత్యాలరావు, మండల అధ్యక్షుడు బిక్షమయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటనను విజయవంతం చేయండి..

**•సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ది.07-04-2026 తేదీన మంగళవారం నాడు కరకగూడెం మండలం,కరకగూడెం, బట్టుపల్లి, కన్నాయిగూడెం గ్రామపంచాయతీలో మన అభిమాన నాయకులు అభివృద్ధి ప్రదాత - జన హృదయ నేత పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పర్యటించనున్నారు..ఉదయం 10 గంటలకు కన్నాయిగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు..10:30 గంటలకు బట్టుపల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొంటారు.11 గంటలకు కరకగూడెం తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమం.కావున సర్పంచ్ ఉప సర్పంచ్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,



కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, మహిళలు, పత్రికా మిత్రులు అభిమానులు, తదితరులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షుడు సయ్యద్ ఇగ్బాల్ హుస్సేన్ పిలుపునిచ్చారు.

# జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్ధి పోలీసుల ప్రధాన లక్ష్యం

**•చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని పలు ఆదీవాసీ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్లను ప్రారంభించిన భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు సోమవారం చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని పలు ఏజెన్సీ గ్రామాల్లో భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ కమ్యూనిటీ హాళ్ళను ప్రారంభించడం జరిగింది.చర్ల మండలంలోని ఏజెన్సీ గ్రామాలైన కుర్నపల్లి,బత్తినపల్లి,చెన్నాపురం మరియు దుమ్ముగూడెం మండలంలోని చింతగుప్ప,ముల్కనపల్లి ఏజెన్సీ గ్రామాల్లో నివసించే





ఆదీవాసీ ప్రజలకు పలు కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా నిర్మించిన కమ్యూనిటీ హాళ్ళను భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా చర్ల మండలం బట్టిగూడెంలో జరిగిన గ్రామోత్సవ సభలో కూడా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారధ్యంలో ఏజెన్సీ ప్రాంత వాసుల అభివృద్ధే లక్ష్యంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని అన్నారు.ముఖ్యంగా చర్ల,దుమ్ముగూడెం మండలాల్లోని ప్రతి ఏజెన్సీ గ్రామానికి విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను అందించే విధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే వారికి కమ్యూనిటీ హాళ్ళను అందించడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి సమస్యలున్న పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే,సంబంధిత అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చర్ల సిఐ రాజువర్మ,దుమ్ముగూడెం సిఐ వెంకటప్పయ్య,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ,సీఆర్పీఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

**-ఏమి రెడ్డి జయపాల్ రెడ్డి**

**-గొర్రె పవన్ కుమార్ రెడ్డి**

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6**

మాడుగుల మండలం కలకొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతులు పొలంలోకి పోవడానికి రాకుండా రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడంతో రైతుల ద్వారా సమాచారం తెలుసుకున్న రైతుల ఇబ్బందులను అర్థం చేసుకొని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏమి రెడ్డి జయపాల్ రెడ్డి, మరియు మాజీ సర్పంచ్ గొర్రె పవన్ కుమార్ రెడ్డి,వారి సొంత నిధులతో మూడు కిలోమీటర్లు రోడ్డు మరమ్మతులు చేపట్టారు, ఈ కార్యక్రమంలో రైతులు మాజీ వార్డ్ మెంబర్ పులి కరుణాకర్, వార్డు నెంబర్ పల్లె



నరేష్, వార్డు నెంబర్ కలకొండ ఆంజనేయులు, మాజీ వార్డ్ మెంబర్ పులి రాములు, మరియు కురుమ శ్రీశైలం, కుడుతాల వెంకటయ్య, ముక్కాల తానయ్య, పులి శ్రీను, పులి సురేష్, ఎస్ కె సైదుల్, ఎస్కే నిరంజన్, ఉడుతాల శీను, పులి వెంకటయ్య, గుడిసె సురేష్, పులి కొండల్, బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

**•వందకు డయల్ నకు ఫోన్ రాగానే తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా ఉండాలి**

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్:06**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు



తీసుకోవాలని సూచించారు ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు పెట్రోలింగ్ బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు నూతనంగా నిర్మాణంలో ఉన్న మణుగూరు పోలీస్ స్టేషన్ భవనాన్ని కూడా ఈ సందర్భంగా ఎస్పీ పరిశీలించారు పాత పోలీస్ క్వార్టర్స్ పరిసరాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు

ఈ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సీఐ నాగబాబు ఎస్సై శ్రావణ్ సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**మహేశ్వరం, ఏప్రిల్ 7, జనసముద్రం న్యూస్:**

మహేశ్వరం మండల కేంద్రంలో బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బిజెపి మహేశ్వరం మండల అధ్యక్షుడు టి. యాదీష్ ఆధ్వర్యంలో జరిగిన 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పాపయ్య గౌడ్, జిల్లా నాయకులు




సుదర్శన్ రెడ్డి, నాయకులు ఐల్ల యాదయ్య గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, రాష్ట్ర నాయకులు కుండె వెంకటేష్, మాసారం చంద్రయ్య గౌడ్, రఘు గౌడ్, భరత్, మహేందర్, కాసాని వెంకటేష్, అనంతయ్య, మండల ప్రధాన కార్యదర్శి వనం పల్లి శ్రావణ్, ఉపేందర్, ఉపాధ్యక్షులు యాదగిరి, శ్రీనివాస్ మండల అధ్యక్షులు రఘువీర్, గిరిజన మోర్చా నాయకులు కృష్ణ నాయక్, మైనార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, బూత్ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బహుజన మహనీయుల జయంతి--వర్ధంతి ఉత్సవాల నూతన కమిటీ ఏర్పాట్లు

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 6:(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన బహుజన మహనీయుల జయంతి--వర్ధంతి కమిటీ మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల్లో మంచి గుర్తింపు పొందిన ఈ కమిటీ, నూతన కార్యవర్గం ఎన్నికతో మరొక స్వర్ణయుగానికి నాంది పలికింది.మాజీ చైర్మన్ పాక రమేష్, కమిటీ రూపకర్త దాట్ల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో యువ నాయకుడు, సేవా దృక్పథం కలిగిన అంబాల సుమన్‌ను ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నుకోవడం విశేషం. సమాజ సేవలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుమన్ నాయకత్వంలో కమిటీ మరింత బలోపేతం అవుతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది.నూతన కమిటీ సభ్యులు:వైస్ చైర్మన్: తండా మొండయ్య,ప్రధాన కార్యదర్శి: బొంకూరి



కార్తీక్,సహాయ కార్యదర్శులు: చదిరం రాకేష్, జూపాక శ్రీను,కోశాధికారి: మేకల కిషన్,ముఖ్య సలహాదారులు: ఆరేపల్లి చంద్రమౌళి, ఎర్ర ప్రకాష్, శనిగరం వెంకటేష్, గౌరవ అధ్యక్షులు:నార్లగిరి శ్రీనివాస్, అంబాల ఆనంద్, పాక రమేష్, శనిగరంరాజకుమార్,గౌరవసభ్యులు:బొంకూరి యాదగిరి, అంబాల నాగేష్, అంబాల రూపేష్, మైస ప్రశాంత్, గూడెం వినయ్
ఈ కమిటీ చరిత్రను పరిశీలిస్తే, మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎప్పటికప్పుడు ముందుండి సేవలందిస్తూ, సామాజిక న్యాయం, సమానత్వం వంటి విలువలను విస్తరింపజేస్తూ ముందుకు సాగుతోంది. ప్రతి జయంతి--వర్ధంతి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ యువతలో చైతన్యం నింపడం ఈ కమిటీ ప్రత్యేకతగా నిలిచింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంబాల ఆర్యరాజ్, శనిగరం సుమన్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అంబాల సుమన్ నాయకత్వంలో కమిటీ మరింత ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.మొత్తంగా ఎల్కతుర్తిలో ఈ నూతన కార్యవర్గం ఏర్పాటుతో సామాజిక సేవలకు, మహనీయుల స్ఫూర్తికి మరో కొత్త దిశ ఏర్పడిందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ఏప్రిల్ 10.న కార్మిక శాఖ వద్ద కార్మిక గర్జన, జయప్రదం చేయండి

**6 ఏప్రిల్ జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్**
టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ పిలుపు
తేదీ 06.04 2026 న జేఏసీ అత్యవసర సమావేశం ఎంప్లాయీస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ నాయకులు మాట్లాడుతూ..
తెలంగాణ ఆర్టీసిలో గత 7 సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఎన్నిసార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేదని ఆర్టీసి జాయింట్ యాక్షన్ కమిటీ అభిప్రాయపడింది. ఒకపక్కన ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఆర్టీసి స్థలాలను ప్రైవేట్ యాజమాన్యానికి తాకట్టు పెడుతూ, మరోపక్క రీ ఆర్గనేజషన్ యాక్ట్ 2014 కు తూట్లు పొడుస్తూ బస్ భవన్ లో సగభాగాన్ని తెలంగాణ ప్రభుత్వం ఆక్రమించే ప్రయత్నం చేయడంపై జాయింట్ యాక్షన్ కమిటీ నిప్పులు కక్కింది. ఒకపక్క గ్రేటర్ హైదరాబాద్ జోనలో ఉన్న కార్మికులను కరీంనగర్, హైదరాబాద్ జోన్లకు బదిలీలు చేసే ప్రక్రియ చేపడుతూనే మరోప్రక్క మళ్లీ



ట్రేడ్ సిస్టమ్ ని తీసుకువచ్చి ఆర్టీసి కార్మికులను అణగదొక్కే ప్రయత్నం చేస్తోందని జాయింట్ యాక్షన్ కమిటి అటు ప్రభుత్వ, యాజమాన్యాలపై విరుచుకుపడింది. జాయిశీట్ యాక్షన్ కమిటీ సమ్మె నోటీసు ఇచ్చిన కారణంగా, లేని సమస్యలను కార్మికుల ముందుకు తీసుకువచ్చి, కార్మికుల మనస్థైర్యాన్ని దెబ్బ తీసేవిధంగా ప్రభుత్వ, యాజమాన్యాలు మైండ్ గేమ్ ఆడుతున్నాయని, కాని వారు ఆడుతున్న మైండ్ గేమ్ ని కార్మికవర్గం తిప్పికొట్టి గేమ్ ఛేంజర్ అవుతుందని వారు దృఢంగా పలికారు. కార్మికుల హక్కులను హరించటానికి ప్రభుత్వ యాజమాన్యాలు చీకటి జోనులో సింహాల్లా ఎదురు చూస్తున్నాయని వారు ఆగ్రహించారు.
ఇచ్చిన సమ్మె నోటీసులో ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయటం, ట్రేడ్ యూనియన్లను రెస్టోర్ చేయడం, వేతన సవరణలు జరపడంతో పాటు తదితర సమస్యల పరిష్కారం కోసం జాయింట్ యాక్షన్ కమిటీ సమ్మెలోకి వెళ్ళటం ఖాయమని జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ వీ థామస్ రెడ్డి కన్వీనర్ ఎండి మౌలానా.కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్,దీ యాదగిరి అన్నారు.కార్మికుల ఆవేదనను "కార్మిక గర్జన" రూపంలో వినిపిస్తామని హెచ్చరించారు .ఇప్పటికైనా లేబర్ కమిషనర్ కన్సిలేషన్ ప్రక్రియ ప్రారంభించి జాయింట్ యాక్షన్ కమిటీతో సమావేశం నిర్వహించాలని, సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని, ఈరోజు జేఏసీ నాయకత్వం మరొక లేఖ ద్వారా జాయింట్ లేబర్ కమిషనర్ శ్రీ మతి సునీత గోపాల్ దాస్ గారిని కోరడం జరిగింది. లేనియెడల 10-04-2026న లేబర్ కమిషనర్ ఆఫీస్ ను ముట్టడించి కార్మికులు గాండ్రించటం తథ్యమని వారు హెచ్చరించారు. ప్రచార కార్యదర్శి

# దేశ సేవయే ధ్యేయంగా ఎందరో మహనీయులను దేశానికి అందించిన అతిపెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ...

- బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు..

**మిర్యాలగూడ పట్టణం.ఏప్రిల్ 6.(జనసముద్రం న్యూస్):**
పట్టణ పరిధిలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు,మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు,ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ భారత జాతి గౌరవాన్ని



కాపాడే సంకల్పంతో ఎల్లప్పుడూ కూడా భారతీయ జనతా పార్టీ ముందుకు వెళుతుందని ప్రపంచానికి దిక్సూచిగా భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెట్టిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేనని 21 రాష్ట్రాలలో అధికారంలో ప్రజా ఆమోద ప్రభుత్వాలను నడుపుతూ డబుల్ ఇంజన్ సర్కార్ ను ఏర్పాటు చేసి గత యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని 13 సంవత్సరాల లో చేసి చూపించిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని తెలంగాణలో వచ్చే ఎన్నికలలో బిజెపి అధికారం చేపట్టి ప్రజలకు నిజమైన అంత్యోదయ ఫలాలను అందిస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సజ్జల నాగిరెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర కోశాధికారి హనుమంత రెడ్డి,తల్లం అశోక్,తుమ్మలపల్లి హనుమంత్,చిలుకూరి శ్యామ్,ఎడ్ల రమేష్, లక్ష్మారెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శులు భాషిపాక శంకర్,కొంగరి నాగరాజు, కంచు కొమ్ముల వేణు,శృతి,చిలుకూరి వెంకటేశ్వర్లు, మట్టారెడ్డి, అశోక్,కృష్ణ,బంటు సోమయ్య, రవికుమార్, జ్యోతి,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాల & కళాశాల బస్సులపై ప్రత్యేక డ్రంక్ & డ్రైవ్ తనిఖీలు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 6**
మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పాఠశాల మరియు కళాశాల బస్సు డ్రైవర్లపై ప్రత్యేక డ్రంక్ ఽ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది . విద్యార్థుల భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లతో సమన్వయం చేసుకుని బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హతలు మరియు వాహనాల భద్రతా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు
తనిఖీల సందర్భంగా డ్రైవర్లకు బ్రెత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బస్సులకు సంబంధించిన అవసరమైన పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు, ఇన్సూరెన్స్, పర్మిట్ తదితర అంశాలను కూడా అధికారులు పరిశీలించారు. విద్యార్థులు ప్రయాణించే బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్





సదుపాయాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు మరియు ఇతర భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణ భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనం నడపడం ఒక తీవ్రమైన నేరమని, ముఖ్యంగా పాఠశాల మరియు కళాశాల బస్సుల డ్రైవర్లు మరింత బాధ్యతతో వ్యవహరించాలన్నారు. అన్ని విద్యాసంస్థలు తమ బస్సుల నిర్వహణ, డ్రైవర్ల ప్రవర్తన మరియు భద్రతా ప్రమాణాలపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ప్రయాణించే వాహనాల పరిస్థితిపై అవగాహన ఉండాలని సూచించారు.
విద్యార్థుల భద్రతను కాపాడడంలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**దామరచర్ల మండలం.ఏప్రిల్ 6.(జనసముద్రం న్యూస్):**
మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదినేని శ్రీనివాసరావు పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు,అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ గ్రామాన భారతీయ జనతా పార్టీ అనేక మైనటువంటి సేవలను అందిస్తుందని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ సజ్జల నాగిరెడ్డి,మండల అధ్యక్షులు మేప్య నాయక్,మండల ఇన్చార్జి అశోక్ రెడ్డి,మాజీ రాష్ట్ర



కౌన్సిల్ మెంబర్ సత్యనారాయణ,జిల్లా నాయకులు ఈగ సైదారావు,సీనియర్ నాయకులు ప్రభురావు,కోటిక కృష్ణయ్య,బొచ్చు జానకి రామ్ రెడ్డి,మండల నాయకులు కృష్ణంరాజు యాదవ్,అనిపిరెడ్డి నాగిరెడ్డి,నిమ్మల విజయ్ కుమార్,కోటిక గురవయ్య, అరవిందు, సాంబయ్య, జానయ్య,బాబి, రామయ్య,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాల దాహానికి తాత్కాలిక ఉపశమనం.



- జనసముద్రం కథనానికి స్పందన -- తుమ్మలచెరువు ప్రాంతంలో సాసర్ ఫీట్లలో నీటి ఏర్పాటు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
అశ్వాపురం మండలంలోని అటవీ ప్రాంతంలో నీటి కొరతతో మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్న వార్తను ప్రముఖంగా ప్రచురించిన జనసముద్రం పత్రిక కథనానికి ఫారెస్ట్ అధికారులు స్పందించారు.ఈ నేపథ్యంలో తుమ్మలచెరువు పరిసర అటవీ ప్రాంతంలో సాసర్ ఫీట్లలో నీటిని నింపి, అడవి జంతువుల దాహం తీర్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దీంతో అడవిలో


జనసముద్రం

అశ్వాపురం అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు నీటి కొరత...

సంచరించే జంతువులకు తాగునీటి సమస్య కొంత మేరకు పరిష్కారం కానుంది.
ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ పత్రిక ప్రచురిస్తున్న కథనాలు అధికారులను కదిలించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. జనసముద్రం పత్రిక చేస్తున్న ఈ ప్రయత్నం సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తోందని పలువురు ప్రశంసించారు.
అటవీ జంతువుల సంరక్షణలో భాగంగా ఇలాంటి చర్యలు కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

# ధాన్యం ఐకెపి సెంటర్లను వెంటనే ప్రారంభించాలి...

- తహసీల్దార్ కి వినతిపత్రం అందచేసిన రైతు సంఘం మరియు సిపిఎం నాయకులు..

**దామరచర్ల మండలం.ఏప్రిల్ 6.(జనసముద్రం న్యూస్):**
మండల కేంద్రంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్లను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ మరియు రైతు సంఘం నాయకులు మండల తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు,అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రైతు సంఘం మండల అధ్యక్షులు మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వం గుర్తించిన ఎనిమిది ఐకెపి కేంద్రాలలో దొడ్డు రకం దాన్యం వచ్చి నేటికీ 20 రోజులు కావస్తున్నా కానీ ఇంతవరకు ఐకెపి కేంద్రాలను ప్రారంభించకపోవడం చాలా విద్దూరంగా ఉందని అకాల వర్షాలకు ధాన్యంపై కప్పడానికి సరైన పట్టాలు లేక రైతులు




అనేక అవస్థలకు గురవుతున్నారని కొన్ని కేంద్రాలలో విద్యుత్ మరియు మంచినీటి సౌకర్యాలు లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు,కావున ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు తక్షణమే స్పందించి వెంటనే ఐకెపి కేంద్రాలను ప్రారంభించి రైతుల ధాన్యం తడవకముందే కొనుగోలు చేయాలని లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో శ్రీను నాయక్,వెంకటయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే గ్రామాల్లో పేదరిక నిర్మూలనకు మార్గం:- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 6**
మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు, కేసముద్రం మండలంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ( ఎస్ ఈ ఆర్ పి ) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మహిళా మండల సమాఖ్య సమావేశంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. రాజ్ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి ) నాయకురాళ్లకు ఉచిత న్యాయ సహాయం మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందుంచే సేవలపై అవగాహన కల్పించారు.? సమాజంలోని బలహీన వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు మరియు వార్షిక ఆదాయం మూడు లక్షల రూపాయల పరిమితి లోపు ఉన్న వారందరికీ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. క్రిమినల్ కేసుల్లో చిక్కుకున్న నిరుపేదలకు కోర్టు ఖర్చులు లేకుండా, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ అనే వ్యవస్థ ద్వారా ఉచితంగా వాదించే న్యాయవాదులను ఏర్పాటు చేసే సౌకర్యం కల్పిస్తోందని వివరించారు.
గృహ హింస నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం




మరియు ఆస్తి హక్కుల గురించి మహిళా సంఘాల ప్రతినిధులకు అవగాహన కల్పించారు.
గ్రామ స్థాయిలోని ప్రతి మహిళకు చట్టం పట్ల అవగాహన ఉండాలని, ఆపదలో ఉన్నప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని కోరారు. స్వయం సహాయక సంఘాల నాయకురాళ్లు తమ గ్రామాల్లోని మహిళలకు ఈ సేవల గురించి వివరించి, బాధితులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రతినిధులు టి. కృష్ణ మూర్తి , మండల సమాఖ్య నాయకురాళ్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కోతులనాడుమ గ్రామపంచాయతీ బావి మరమ్మతుల సమయంలో సర్పంచ్‌కు ప్రమాదం

- ఎల్కతుర్తి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో
- సర్పంచుల నుంచి ఆర్థిక సహాయం రూ.50,000 అందజేశారు

**ఎల్కతుర్తి ఏప్రిల్ 06 (జనసముద్రం)**



ఎల్కతుర్తి మండలం కోతుల గ్రామానికి చెందిన సర్పంచ్ మాట్ల లింగయ్య గారు గ్రామపంచాయతీ బావి మోటర్‌ను రిపేర్ చేసి బావిలో దింపుతున్న సమయంలో ప్రమాదవశాత్తు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన గ్రామంలో ఆందోళన కలిగించింది.ఈ విషయాన్ని తెలుసుకున్న ఎల్కతుర్తి సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండలంలోని పలువురు సర్పంచులు కలిసి గాయపడిన మాట్ల లింగయ్య ను పరామర్శించి, వారికి అండగా నిలిచారు.ఈ సందర్భంగా తిమ్మాపూర్ సర్పంచ్ ముప్పు మానస మహేందర్, బావుపేట సర్పంచ్ బత్తిని రవీందర్ గౌడ్, పెంచికలపేట సర్పంచ్ ముప్పు శైలజ శ్రీనివాస్, జిలుగుల సర్పంచ్ గణబోయిన సృజన రాజు, కేశవాపూర్ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, జగన్నాథపురం సర్పంచ్ యాదగిరి గౌడ్, సూరారం సర్పంచ్ భాష వేణి, లీల కొమురయ్య యాదవ్, రామకృష్ణాపూర్ సర్పంచ్ బొంత రమేష్, శాంతినగర్ సర్పంచ్ రాయపరెడ్డి తదితరులు కలిసి మొత్తం రూ.50,000 ఆర్థిక సహాయం అందజేశారు.గాయపడిన మాట్ల లింగయ్య త్వరగా కోలుకోవాలని సర్పంచులు ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి కోసం సేవలందిస్తున్న నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు పకడ్బందీ చర్యలు,

- జిల్లాలో (204) ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు,
- రబీ 25-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు,
- సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి,
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 6**

మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో (204) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు,



సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో రబీ 25-26 సీజన్ ధాన్యం కొనుగోళ్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు,

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్లో సుమారు 2 లక్షల 60 వేల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం అన్ని విభాగాలు డిఆర్డిఏ, ఐకెపి, సహకార, వ్యవసాయ, రెవెన్యూ పోలీస్, మెప్మా, గిరిజన కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో కొనుగోళ్లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, వచ్చే వారం నుండి జిల్లాలో కొనుగోలను ప్రారంభించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్, టాయిలెట్, చైర్స్, వైద్య శిబిరాలు, కల్పించడం జరుగుతుందని, జిల్లాలో డిమాండ్కు అనుగుణంగా గన్ని సంచులు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,

కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు,

జిల్లాలో ఐకెపి (52), ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ (143), గిరిజన కార్పొరేషన్ కోపరేటివ్ సంస్థ (8), మెప్మా (1), మొత్తం (204), కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,

జిల్లాలో సీఎంఆర్ డెలివరీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,

ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, మార్కెటింగ్ డిఎం వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏడిఏ మురళి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మెప్మా ప్రాజెక్ట్ అధికారినీ విజయ, అన్ని విభాగాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి,

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,(ఐఏఎస్),**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 6, 2026: తెలంగాణ రాష్ట్ర**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లాలోని కోటపల్లి మండలంలోని కోటపల్లి, మల్లంపేట, వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న పారిశుధ్యం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, త్రాగునీటి సరఫరా, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్( స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా అధికారులు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.





ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలని, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించి నివాస ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకునేలా వివరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్ణీత విస్తీర్ణంలో నిబంధనల ప్రకారం ఇల్లు నిర్మించుకునేలా అధికారులు పర్యవేక్షించాలని, నిర్మాణ దశకు అనుగుణంగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా అందిస్తున్న ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వ్యవసాయ క్షేత్రాలలో వరి వంగడాలను తయారు చేయడానికి పాటించే పద్ధతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నీల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయం నూతన భవనం, గ్రామంలో కంపోస్ట్ షెడ్ లో తయారు అవుతున్న ఎరువును పరిశీలించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి, మండల పంచాయతీ అధికారి వెంకటేష్, పంచాయతీరాజ్ ఎ. ఈ. ప్రదీప్, గృహ నిర్మాణ శాఖ ఎ. ఈ. కార్తీక్, పంచాయితీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈట్ రైట్ వాక్" కార్యక్రమం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో విజయవంతంగా నిర్వహణ

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్.6**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ప్రజాపాలన ప్రగతి' ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు నిర్వహించే ఆరోగ్య వారంలో భాగంగా మొదటి ప్రజల్లో సురక్షిత ఆహారపు అలవాట్లు, పోషకాహారంపై అవగాహన, మరియు ఆహార భద్రత ప్రమాణాల అమలు పట్ల చైతన్యం కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఈట్ రైట్ వాక్"కార్యక్రమంను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి రవి రాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమం కళాకారుల బృందం ఆరోగ్య భద్రత పై పాటలు పాడుతూ డప్పు చప్పుళ్లతో పట్టణ కేంద్రంలోని జిల్లా కోర్టు వద్ద ప్రారంభమై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జి జి హెచ్), మహబూబాబాద్ వరకు సాగింది. ఈ వాక్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ఆహార భద్రత నిబంధనల అమలు బలోపేతం చేయడం.




ఆహార ద్వారా వ్యాపించే వ్యాధులను (ఫుడ్ బోరనే ఇల్నెస్సెస్ ) నివారించడం

౨ సురక్షితమైన, శుభ్రమైన మరియు పోషకాహారపు అలవాట్లను ప్రోత్సహించడం.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రజలకు శుభ్రమైన ఆహారం తీసుకోవడం, ఆహార పదార్థాల నిల్వ, వంటలో పరిశు భ్రత పాటించడం, కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలను వాడకూడదని, పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే, ప్రజలు లైసెన్సు కలిగిన మరియు పరిశుభ్రమైన ఆహార కేంద్రాల నుంచే ఆహారం కొనుగోలు చేయాలని, ఆహార భద్రతపై అనుమానాలు ఉన్నచో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈట్ రైట్" వంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించడంలోసమాజంలో సురక్షిత ఆహార సంస్కృతిని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తమ్ ఎంపిహెచ్ఈఓ లు శ్రీనివాస్, కేవిఎన్ స్వామి, తోట శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ లు రాజేందర్, శ్రీహరి, జిల్లా పౌర సంభందాల అధికారి కళాకారుల బృందం, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, ట్రైబల్ వెల్ఫేర్ పాటశాల విద్యార్థినీలు, స్టానిక అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోతులకోసం ఓ రైతు పెట్టిన కరెంట్ షాక్ మరో రైతుప్రాణంమీది కొచ్చింది

**కరెంట్ షాక్ నుండి తృటిలో తప్పించుకొని ప్రాణాలతో భయటపడి చికిత్స పొందుతున్న రైతు**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 06**

ఎల్లారెడ్డిపేట కోతులబారీ నుండి పంట చేను కాపాడుకోవడానికి రైతు అనుకున్నది ఒకటైతే మరోకటి అయ్యింది కరెంట్ షాక్ పెడితే పక్కచేనుకు చెందిన మరో రైతు ప్రాణాలతో తృటి లో తప్పించుకొని అసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన బండలింగంపల్లిలో చోటు చేసుకుంది బండ లింగంపల్లి గ్రామ శివారులోని గుండం శ్రీనివాస్



రెడ్డికి చెందిన వరి పంటను కోతుల భారీ నుండి కాపాడుకోవడం కోసం చేను చుట్టూ శుక్రవారం ఆయన కరెంట్ షాక్ పెట్టి హ్యాపీగా ఊరెళ్ళాడు, పక్క చేనుకు చెందిన అదే గ్రామానికి చెందిన మరో రైతు జంగ భాస్కర్ రెడ్డి తన పాడి గేదెలకు గడ్డి కోసుకుందామని వెళ్ళగా కరెంట్ షాక్ తగలడంతో తృటిలో ప్రాణాలతో తప్పించుకున్నాడు, అప్పటికే ఆయన కాళ్లు చేతులు ఖాళీ ప్రమాదానికి గురి అయ్యాడు వెంటనే చుట్టుపక్కల రైతులు అతన్ని సిరిసిల్లలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారుప్రస్తుతం జంగ భాస్కర్ రెడ్డి చికిత్స పొందుతున్నాడు, ఒక వైపు పోలీసులు మరోవైపు విద్యుత్ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నా అడవి జంతువుల భారీ నుండి కోతుల భారీ నుండి పంటలను కాపాడుకోవడం కోసం అంటూ రైతులు మానేరు వాగులో వాగు పోడువునా మల్లారెడ్డి పేట మొదలు సిరిసిల్ల బిడ్జీ వరకు అక్కడక్కడ కరెంటు షాక్ లు పెట్టుతుండడంతో కరెంట్ షాక్ లకు అమాయకులు చాలా మంది మరణిస్తూనే ఉన్నారు, పోలీసులు విద్యుత్ అధికారులు సీరియస్ గా కఠిన చర్యలు తీసుకుంటే కరెంట్ షాక్ మరణాలు తగ్గే అవకాశాలు లేకపోలేదు

# చెత్త కుప్పలో జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సూచిక బోర్డు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 6,2026:**

నిజామాబాద్-జగదల్పూర్ , జాతీయ రహదా రి 63 పై మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం రసూల్ పల్లి వద్ద, సింగరేణి యాజమాన్యం ఏర్పాటుచేసిన, జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సమాచారం సంబంధించిన బోర్డును, జాతీయ రహదారి 63



విస్తరణలో రోడ్డు కాంట్రాక్టర్ దానిని తొలగించి పక్కకు పడేయడం తో, దేశంలోనే వివిధ రాష్ట్రాల నుండి పవర్ ప్లాంట్ కు వచ్చి లారీల డ్రైవర్లు, ఇతర అధికారులు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, సుమారుగా మూడు నెలలు నుండి సింగరేణి అధికారులు పట్టించుకోకపోవడం తో అది పూర్తిగా ధ్వంసమైందని, వెంటనే జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ అధికారులు స్పందించి నూతన సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుచున్నారు

# జగన్నాధపురంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ రద్దు

**ఎల్కతుర్తి ఏప్రిల్ 06 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జగన్నాధపురం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీపై వివాదం చెలరేగింది. గ్రామ సర్పంచ్ మరియు గ్రామస్తులకు తెలియకుండా కొంతమంది రాజకీయ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కమిటీని గ్రామ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు.ఈ నేపథ్యంలో మరుసటి రోజు గ్రామ సర్పంచ్ పంజాల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలో దండోరా వేయించి, గ్రామస్తులందరితో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ సమావేశంలో ముందుగా ఏర్పాటు చేసిన కమిటీని అధికారికంగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.అదే సమావేశంలో గ్రామస్తుల సమక్షంలో కొత్త కమిటీ ఏర్పాటు పై చర్చలు జరిగాయి. చైర్మన్ పదవికి పెండ్యాల తిరుపతి పేరును గ్రామస్తులు ఏకగ్రీవంగా సూచించారు. కార్యవర్గ సభ్యుల ఎంపికపై ఇంకా చర్చలు కొనసాగుతున్నాయి.అయితే, కమిటీ రద్దు అయినప్పటికీ పాత కమిటీ పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా, పారదర్శకంగా ఆలయ కమిటీని ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు భద్రాచలం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని తెలిపిన తాసిల్దార్ ధనియాలవెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**

సోమవారం నాడు తన చాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భద్రాచలం రెవెన్యూ పరిధిలోని ప్రజలు వివిధ సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, ఇందులో ముఖ్యంగా గ్రామ పంచాయతీ, ఎలక్ట్రికల్, రెవిన్యూ శాఖ మరియు ఇందిరమ్మ ఇండ్లు అర్జీలు (04) దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, వాటిని పరిశీలించి వీలైనంత తొందరగా సమస్యలు పరిస్కారం కొరకు ఆయా శాఖలకు పంపించడం జరిగిందని, రెవెన్యూ శాఖకు సంబంధించిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కారం చేయడం జరిగిందని, ప్రజలు పెట్టుకున్న అర్జీలు పరిస్కారం దిశగా విచారణ జరిపి దరఖాస్తుదారినికి న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన అర్జీని ఎంపీడీవో భద్రాచలం నకు చర్యలు చేపట్టడానికి పంపించడం జరిగిందని ఆయన అన్నారు.

ఇకనుండి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ శాఖలలో ఏవైనా సమస్యలు ఉంటే మధ్య దళారులను ఎవరిని నమ్మకుండా నేరుగా ప్రజావాణి ద్వారా పరిష్కరించుకోవాలని, మండల



స్థాయి అధికారులు ప్రజావాణి యందు అందుబాటులో ఉంటారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్, విద్యుత్ శాఖ మరియు ఐకెపి, వైద్య శాఖ, ఎంపీడీవో కార్యాలయంనకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక భక్తి స్తోత్ర పారాయణాలు

**జనసముద్రం న్యూస్ కోహెడ ఏప్రిల్ 6: ( కోహెడ ప్రసాదరావు)**

హనుమకొండలోని రామక రవీందర్ గృహములో సోమవారం సామూహిక లలితా సహస్రనామం ఇతర భక్తి స్తోత్ర పారాయణాలు నిర్వహించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల పరిషత్ లో సూపరింటెంటిగా విధులు నిర్వహిస్తూ గత 15 సంవత్సరముల క్రితం మృతి చెందిన రామక రేవతి పుణ్యవతి తిని పురస్కరించుకొని శ్రార్థం నిర్వహించారు. అనంతరం సాయంత్రం వేళలో వారి స్వగృహములో లలితా సహస్రనామం సామూహిక స్తోత్ర పారాయణం, ఇతర భక్తిగీతాలాపనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులు భూపాల్ పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న రామక రవీందర్, శ్రీ ఫణి-నితిన్, శ్రీకరి ,శ్రీనిధి, భూజాత, డాక్టర్ రామక మోహన్ శర్మ- జ్యోత్స్న, డాక్టర్ కోహెడ ప్రసాదరావు



శర్మ -జ్యోతి, కోహెడ ప్రవీణ్ రావు శర్మ- రాజ్యలక్ష్మి,శ్రీనివాస్ -శైలజ, మంజుల -రమేష్, నరసింహమూర్తి- శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణులకు ఉచిత నేత్ర సేవలు లయన్స్ క్లబ్ ముందడుగు





**మాజీ మున్సిపల్ చైర్పర్సన్ లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ జగిత్యాల**

లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో, జగిత్యాల జిల్లా పెగడపెల్లి గ్రామ పంచాయతీ సమీపంలో రేకుర్తి కంటి ఆసుపత్రి మరియు లయన్ చిదుర సురేష్ (గ్రాణ+) వారి సహకారంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రోగ్రామ్ చైర్పర్సన్గా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా లయన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ శిబిరం లక్ష్యమని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల సమాజ సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తోందని ఆమె పేర్కొన్నారు.

ఈ శిబిరంలో కంటి సంబంధిత సమస్యలపై ఉచిత పరీక్షలు నిర్వహించడంతో పాటు, అవసరమైన వారికి ఆపరేషన్ సౌకర్యం కల్పించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందని తెలిపారు.

అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకున్నారని వారు తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్ ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, ఉప సర్పంచ్ బత్తుల ప్రదీప్, వార్డ్ మెంబర్స్ నంది మహిపాల్, ఓరుగలజఅంజమ్మ, గంద్ర మంగ, బొమ్మన సరోజన , కొండ శిరీష, వడ్లగట్ల శంకర్ లయన్ క్లబ్ జగిత్యాల అధ్యక్షులు, గుండేటి గంగాధర్ లియోన్ క్లబ్ జగిత్యాల ప్రధాన కార్యదర్శి, సామల శ్రీహరి కోశాధికారి లయన్ క్లబ్ జగిత్యాల, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గౌతమ్ తేజ అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

సంద్రలబోడు గ్రామం, అశ్వాపురం మండలం, తెల్లం బాలరాజు -- సౌందర్య దంపతుల కుమారుడు గౌతమ్ తేజ అన్నప్రాసన వేడుకలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చిన్నారికి అన్నప్రాసన నిర్వహించి ఆశీర్వదించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, గౌతమ్ తేజ ఆరోగ్యంగా,



ఆయురారోగ్యాలతో ఎదగాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు స్థానిక ప్రజా ప్రతినిధులు, సర్పంచులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఒక నటిగా నా ఎజెండా అదే: మృణాల్ ఠాకూర్

“ఎప్పటికప్పుడు కొత్త ప్రయత్నాలు చేయకపోతే... కొత్త విషయాలు ఎలా తెలుస్తాయి? నా నట ప్రయాణంలోనూ కొత్త అడుగులు వేస్తుండడానికి కారణమదే” అంటోంది మృణాల్ ఠాకూర్. ‘సీతారామం’, ‘హాయ్ నాన్న’ తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్ని గెలుచుకుందీమె. మరాఠీ అమ్మాయినైన తనని అంతా ఓ తెలుగమ్మాయిలాగే చూస్తున్నారు. ఆ గుర్తింపు ఎంతో తృప్తినిస్తోందని చెబుతోంది. ఇటీవల ఆమె అడివి శేష్‌తో కలిసి ‘డెకాయిట్’ చిత్రంలో నటించింది. ఆ చిత్రం ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా మృణాల్ ఆదివారం విలేకర్లతో ముచ్చటించారు.

“సరికొత్త నేపథ్యంలో సాగే కథలు, కొత్త సవాళ్లనిచ్చే పాత్రలు, అంతకుముందు చేయని కొత్త ప్రయత్నాలు... ఇవే నన్ను నటిగా ఎక్కువగా ఆకర్షిస్తుంటాయి. ‘డెకాయిట్’ చేయడానికీ కారణం ఆ అంశమే. నేను ఈ జానర్ కథల్లో ఇదివరకెప్పుడూ చేయలేదు. యాక్షన్ ప్రధానంగా సాగే ఓ ప్రేమకథ ఇది. నేను సరస్వతి అనే యువతిగా కనిపిస్తా. హరి పాత్రలో శేష్ కనిపిస్తాడు. ఈ రోమియో, జూలియట్... డెకాయిట్స్‌గా ఎందుకు మారాల్సి వచ్చిందనేది ఈ సినిమాలో కీలకం. ప్రేక్షకులు ఆశ్చర్యపోయేలా చేయడం నాకు ఇష్టం. అలాంటిది ఇందులో నాకు నేనే ఆశ్చర్యపోయే పాత్రని పోషించే అవకాశం వచ్చింది. కచ్చితంగా ఈ సినిమా, ఇందులోని మా పాత్రలు అందరికీ నచ్చుతాయి”.

“యాక్షన్, ప్రేమ... ఈ మేళవింపే ఎంతో ప్రత్యేకం. సినిమాలోని ఆ రెండు కోణాలు ఎంతో ప్రభావం చూపిస్తాయి. నేను కొన్ని యాక్షన్ సన్నివేశాల్లో నటించా. అలాగని నేను హీరోల్లాగా వీరోచితమైన ఫైట్స్ అంటూ ఏమీ చేయను. కార్ ఛేజింగ్ సన్నివేశాలు ఎక్కువగా ఉంటాయి. డ్రైవింగ్ అంటే నాకు చాలా ఇష్టం. మా ఇంట్లో కార్ నడిపిన తొలి అమ్మాయిని నేనే. కార్ నడుపుతూ ఇందులో చాలా



సన్నివేశాల్లో కనిపిస్తా. నటిస్తున్నప్పుడు సెట్‌లో ఎన్ని సవాళ్లు ఎదురయ్యాయో, అంత సంతృప్తినిచ్చిన సినిమా ఇది. అడివి శేష్ కథానాయకుడిగా అత్యుత్తమ దశలో ఉన్నాడు. తను ఇందులో మరింత అద్భుతం అనిపిస్తాడు. తను కూడా ఇప్పటివరకూ చేయని కొత్త పాత్రని ఇందులో



చేశాడు. శేష్, ప్రకాశ్‌రాజ్, అనురాగ్ కశ్యప్ తదితర అనుభవం, ప్రతిభ ఉన్న నటులతో కలిసి తెరను పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. దర్శకుడు షానియోల్, శేష్‌తోపాటు ఇతర బృందమంతా కలిసి మంచి సమన్వయంతో ఈ చిత్రం చేసింది. సుప్రియ లాంటి నిర్మాతని నేను ఇదివరకెప్పుడూ చూడలేదు. సెట్‌లో ఏ విషయంలోనూ రాజీపడరు. నటీనటుల విషయంలో ఆమె తీసుకొనే జాగ్రత్తలు బాగుంటాయి”.

“ప్రేమకథలు నాకు కొత్త కాదు. అందులో ఈ సినిమా భిన్నం. ‘సీతారామం’లో పోషించిన సీత తరహా పాత్రలో నన్ను చూడాలని చాలామందికి ఉంటుంది. దానికి భిన్నమైన ఓ కొత్త పాత్రలో చూడాలనుకునేవాళ్లూ చాలా మందే. అలాంటివాళ్ల కోసమే ఈ సినిమా. హిందీ, తెలుగు భాషల్లో చిత్రీకరణ చేశాం. దాంతో ప్రతీ సన్నివేశాన్ని రెండు సార్లు చేస్తున్నప్పుడు ఓ రివిజన్‌లా అనిపించేది. ఈ ప్రయాణాన్ని చాలా ఆస్వాదించా. భాషల మధ్య హద్దులు చెరిపేయాలన్నదే నటిగా నా ఎజెండా. ఈమధ్య ఓ వేడుకలోనూ ఇదే విషయాన్ని చెప్పా. ‘మాకు దక్షిణాది సినిమాల్ని బాగా పరిచయం చేశావు’ అంటూ ఒకరు నన్ను హత్తుకుని మెచ్చుకున్నారు. నా సినిమాని ఏ భాషలో చూసినా ప్రేక్షకులు ఆ భావోద్వేగాల్ని ఆస్వాదించాలన్నదే నా తపన. అది దృష్టిలో పెట్టుకునే కథల్ని ఎంపిక చేసుకుంటున్నా. మరాఠీ అమ్మాయినైన నేను నా ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకులకు చేరువయ్యాననే విషయం గుర్తొచ్చినప్పుడల్లా ఎంతో గర్వంగా ఉంటుంది”.

“తెలుగు, హిందీ, మరాఠీ... ఇలా విభిన్నమైన భాషల్లో నటించడాన్ని ఆస్వాదిస్తున్నా. ప్రతీ భాషలోనూ ఓ కొత్త రకమైన కథని, ఓ కొత్త భావోద్వేగాన్నీ చెప్పే అవకాశం లభిస్తోంది. సినిమా ఎంపికలో నాకు కలయికల కంటే కూడా కథల్నే ప్రామాణికంగా తీసుకుంటుంటా. ‘గీతగోవిందం’ తర్వాత విజయ్ దేవరకొండ, పరశురామ్ కలిసి చేస్తున్న సినిమా కావడంతో, కథతోపాటు ఆ కలయికనీ దృష్టిలో ఉంచుకుని ‘ఫ్యామిలీ స్టార్’ చేశా. కొన్నిసార్లు ఫలితాలు రావొచ్చు, కొన్నిసార్లు రాకపోవచ్చు. కానీ మనసు చెప్పింది చేయాలన్నదే నా నియమం. అలా చేసినప్పుడే తృప్తి”.




## వారాణాసిలో మరో బాలీవుడ్ నటి ?

మహేష్ బాబు హీరోగా రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కుతున్న అడ్వెంచర్ ఎపిక్ 'వారణాసి'. ఈ చిత్రాన్ని రాజమౌళి అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐమ్యాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్‌గా నటిస్తుండగా, ఆర్. మాధవన్ కూడా ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇక ఈ మూవీ పై రోజుకో ఆసక్తికర వార్త బయటకు వస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లోని రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ వారణాసి సెట్‌లో మహేష్ బాబు (రుద్ర), ప్రియాంక చోప్రా (మందాకిని)లపై కీలక సన్నివేశాలను రాజమౌళి చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ ముగియగానే ఒక గ్రాండ్ సాంగ్ షూటింగ్ జరగనుందని, అందులో మహేష్ బాబు సరసన నటించేందుకు మరో బాలీవుడ్ స్టార్ హీరోయిన్‌ను చిత్రబృందం సంప్రదించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ప్రియాంక చోప్రా తన పాత్ర కోసం ఒక అదిరిపోయే డ్యాన్స్ నెంబర్ ఉండాలని కోరగా, ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని సమాచారం. ఇక హాలీవుడ్ స్థాయి విజువల్స్ కోసం అంటార్కిటికా వంటి లొకేషన్లలో కూడా షూటింగ్ జరిపిన జక్కన్న, ఈ స్పెషల్ సాంగ్‌ను విజువల్ వండర్‌గా తీర్చిదిద్దబోతున్నారట. ఏప్రిల్ 7, 2027న ఉగాది కానుకగా విడుదల కాబోతున్న ఈ చిత్రం, భారతీయ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## లవ్ ఇన్సూరెన్స్ ప్రేక్షకులకు నచ్చుతుంది: దిల్ రాజు



'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అంటూ ప్రేక్షకులను కొత్త కాన్సెప్ట్ మూవీతో అలరించేందుకు సిద్ధమయ్యారు ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి. వీరిద్దరూ జంటగా నటించిన ఈ చిత్రాన్ని విఘ్నేశ్ శివన్ తెరకెక్కించారు. నయనతార, ఎస్ఎస్ లలిత్ కుమార్ నిర్మించారు. ఈనెల 10న రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ వేడుకకు దిల్ రాజు, అనిల్ రావిపూడి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దిల్‌రాజు మాట్లాడుతూ.. ప్రదీప్ రంగనాథన్ నటించిన 'లవ్ టుడే' ప్రేక్షకులకు నచ్చుతుందని ముందే ఊహించినట్లు తెలిపారు. అందుకే తెలుగులో డబ్ చేయించినట్లు చెప్పారు.

## పెద్ది డిజిటల్ హక్కుల కోసం నెట్‌ఫ్లిక్స్ పోటీ



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ 'పెద్ది' డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది.

ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ 'పెద్ది పహిల్వాన్'గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు అభిమానులు. ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుండగా, థియేటర్లలో విడుదలైన నాలుగు వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్‌కు వచ్చే అవకాశం ఉంది. మొత్తంగా, రిలీజ్‌కు ముందే భారీ డీల్‌తో 'పెద్ది' సినిమా ట్రేడ్ వర్గాల్లోనే కాకుండా అభిమానుల్లోనూ భారీ హైప్ క్రియేట్ చేస్తోంది.

## రాకాసకు మంచి ఓపెనింగ్స్

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. తాజాగా ఆమె నిర్మించిన 'రాకాస' సినిమా విడుదలైన తొలి రోజునుంచే సూపర్ హిట్ టాక్ తెచ్చుకుని బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధిస్తోంది. 'రాకాస' చిత్రాన్ని ఓటీటీ సిరీస్‌లతో గుర్తింపు తెచ్చుకున్న మానస శర్మ తెరకెక్కించారు. ఈ సినిమాలో సంగీత్ శోభన్ హీరోగా నటించగా, నయన్ సారిక హీరోయిన్‌గా మెప్పించారు. హారర్, కామెడీ, ఫాంటసీ మేళవింపుతో రూపొందిన ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, గెటప్ శ్రీను, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు. ఏప్రిల్ 3న గ్రాండ్‌గా విడుదలైన 'రాకాస' సినిమా, గ్లింప్స్, టీజర్, ట్రైలర్‌తో ముందుగానే మంచి అంచనాలు ఏర్పరచుకుంది. విడుదలైన తర్వాత ఆ అంచనాలను మించి ప్రేక్షకులను అలరించడంతో తెలుగు రాష్టాల్లోనే కాకుండా ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది.ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'రాకాస' సినిమా కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 10. 30 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. శుక్ర, శనివారాల్లో వచ్చిన రెస్పాన్స్ ఆదివారం మరింత పెరగడంతో వసూళ్లు వేగంగా పెరుగుతున్నాయి. ఈ సినిమాపై ఉన్న క్రేజ్‌కు నిదర్శనంగా, విడుదలైన తొలి 24 గంటల్లోనే 60 వేలకుపైగా టికెట్స్ అమ్ముడవడం విశేషం. డిఫరెంట్ ప్రమోషనల్ స్టాట్రజీ కూడా సినిమాకు ప్లస్ అయిందని ట్రేడ్ సర్కిల్స్ అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికే నిర్మాతగా 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న నిహారిక, 'రాకాస'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నట్లు కనిపిస్తోంది. జీ స్టూడియోస్ సమర్పణలో ఉమేష్ కుమార్ బన్సాల్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. సంగీత్ శోభన్ కామెడీ టైమింగ్, నయన్ సారిక గ్లామర్, సపోర్టింగ్ క్యాస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ కలిసి సినిమాకు మంచి ప్లస్ అయ్యాయి. ముఖ్యంగా హారర్ కామెడీ జానర్‌ను కొత్తగా ప్రెజెంట్ చేయడంపై ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. 'రాకాస' సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి జోరు చూపిస్తూ, నిహారిక కొణిదెలను విజయవంతమైన నిర్మాతగా మరోసారి నిలబెడుతోంది.

## రణబాలి బలం... జయమ్మ

అతని జీవితంలోని ఏకైక రంగు... హంగు ఆమె. అతని బలం, సంతోషం ఆమె. యోధుడైన రణబాలి జీవితాన్ని పంచుకున్న ఆమె పేరే... జయమ్మ. బ్రిటిష్ పాలన కాలంలోని ఈ జంట ప్రేమ ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే ‘రణబాలి’ చూడాల్సిందే. ఇటీవలే నిజ జీవితంలో ఏడడుగులు వేసి ఒక్కటైన విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటిస్తున్న చిత్రమిది. రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే అనంతపురంలో కీలక సన్నివేశాల్ని తెరకెక్కించారు. ఆదివారం రష్మిక పుట్టినరోజును పురస్కరించుకుని చిత్రబృందం ప్రత్యేకమైన వీడియోను విడుదల చేసింది. సహజత్వం ఉట్టిపడే జయమ్మ పాత్రకి తగ్గట్టుగా రష్మిక మారిన విధానం ఈ వీడియోలో కనిపిస్తుంది. 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన యథార్థ సంఘటనల ఆధారంగా, పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న చిత్రమిది. సెప్టెంబరు 11న రానుంది.

‘మైసా’ రణం

రష్మిక ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం ‘మైసా’. రవీంద్ర పుల్లే తెరకెక్కిస్తున్నారు. అన్‌ఫార్ములా ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇందులో రష్మిక గోండు మహిళగా కనిపించనుంది. ఆమె పుట్టినరోజుని పురస్కరించుకుని ఆదివారం ఈ సినిమాలోని పోస్టర్‌ని కూడా విడుదల చేశారు. రణభూమిలో ఉన్న మహిళగా రష్మిక అందులో దర్శనమిచ్చింది. గోండు తెగల సాంస్కృతిక నేపథ్యంతో ముడిపడిన కథ ఇదని, పాన్ ఇండియా స్థాయిలో భారీ హంగులతో రూపొందిస్తున్నామని సినీవర్గాలు చెప్పాయి. ఈశ్వరీరావు, గురు సోమసుందరం, రావు రమేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# బోయకొండ అటవిలో వ్యక్తి దారుణ హత్య

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 06 ఏప్రిల్ :-**



అన్నమయ్య జిల్లా, చౌడేపల్లి మండలం, బోయకొండ అడవిలో వ్యక్తి దారుణ హత్యకు గురైయ్యాడు. సోమవారం వెలుగు చూసిన హత్యోదంపై పోలీసుల కథనం ప్రకారం ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి ఒ వ్యక్తిని బోయకొండ అడవిలో దారుణంగా హత్య చేసినట్లు సమాచారం అందడంతో, వెంటనే ఘటన స్థలం వద్దకు పోలీసులు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.

హత్యకు గల కారణాలపై విభిన్న కోణాల్లో విచారణ చేపట్టి నట్లు పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్, ఎస్సై చిన్నరెడ్డప్ప లు తెలిపారు. ముగ్గురు అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మరో ఇద్దరు నిందితులు పరారు కావడంతో, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# రి సర్వే పై తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ధర్నాకు దిగిన రైతులు



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 06 ఏప్రిల్ :-**

బి.కొత్తకోట మండలం బయ్యప్పగారిపల్లి గ్రామంలో రీ సర్వే సమస్యలపై తహసిల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించిన శీలం వారిపల్లె పంచాయతీ రైతులు. రీ సర్వే సందర్భంగా రైతులకు నోటీసులు ఇవ్వలేదని, భూ విస్తీర్ణం, భూ యజమానుల వివరాలు తారుమారు కావడం, హెచ్చుతగ్గులతో విస్తీర్ణం నమోదు చేయడం వంటి తప్పులు కారణంగా ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రీ సర్వేను రద్దుచేసి తిరిగి రీ సర్వే చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై కలెక్టర్ ఏవిధంగా చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# మదనపల్లి లో నిద్రపోతున్న ఎక్సైజ్ : మేల్కొన్న పోలీస్..!

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 06 ఏప్రిల్ :-**



అన్నమయ్య జిల్లా మదనపల్లె మద్యం షాపుల్లో వరుసగా అఘాయిత్యాలు, దాడులు, జరుగుతున్న నేపథ్యంలో మీడియాలో వరస కథనాలు ప్రచురితం అవుతున్న సంగతి పాఠకులకు తెలిసిందే. ఇంత జరుగుతున్న మదనపల్లె ఎక్సైజ్ అధికారులు మాత్రం నిద్ర మత్తు వీడటం లేదు. అయితే పోలీసులు మాత్రం మేల్కొన్నారు. ఎక్సైజ్ అధికారులు చేసే తప్పులకు తామెందుకు చెడ్డపేరు తెచ్చుకోవాలని ఆలోచించారో ఏమో? ఆదివారం రాత్రి మదనపల్లె పోలీసులు రాత్రి 10 గంటలకే మద్యం షాపుల వద్దకు బందోబస్తు మధ్య వాలిపోయారు. టైం టు టైం మద్యం దుకాణాలను దగ్గరుండి మరీ మూసి వేయిస్తున్నారు. మద్యం షాపుల్లో ప్రభుత్వ నిబంధనలకు పాతరవేసి, సిట్టింగ్ రూముల్లో ఇష్టారాజ్యంగా విక్రయాలకు పాల్పడుతున్నారనే, ఆరోపణలు ఉన్నాయి. పర్మిట్ రూములను నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసి అందులోనే మద్యం దుకాణాల యజమానులు అన్ని సౌకర్యాలు కల్పించారనే చర్చ జోరుగా సాగుతోంది. మామూళ్ళ మత్తులో జోగుతున్న ఎక్సైజ్ అధికారులు స్పందించక పోయినా పోలీసులు మాత్రం స్పందించి దుకాణాలు రాత్రి పది గంటలకే మూపించి.. గొడవలు, అల్లర్లు జరగకుండా మేల్కొనడంపై పోలీసుల తీరును ప్రశంసిస్తూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మదనపల్లె తహసీల్దారు కలెక్టరేట్ కు అటాచ్ - భారీ మొత్తంలో అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 6 ఏప్రిల్ :-**

వివాదాల తహసీల్దార్ పేరుగాంచిన మదనపల్లె తహసీల్దారు కిషోర్ ని కలెక్టరేట్ కు అటాచ్ చేస్తూ కలెక్టర్ నిశాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. మదనపల్లె తహసీల్దారుగా పని చేస్తున్న కిషోర్ కుమార్ పై ఇదివరకే స్థానిక ప్రజాప్రతినిధి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. డీకేటి భూములు, చుక్కల భూములు, మిలిటరీ భూములను వెబ్ లాండ్‌లో ఎక్కించినట్లు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పది రోజుల కిందటే జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ కలెక్టరేట్ కు తహసీల్దారు ను పిలిపించుకుని విచారించారు. ఈ క్రమంలో తహసీల్దారు బ్యాంకు ఖాతాకు పెద్ద మొత్తంలో నగదు బదిలీ అయినట్లు రాష్ట్ర సీసీఎల్ఏ, విజిలెన్స్ అధికారులకు సమాచారం అందింది. దీనిపై ప్రాథమిక విచారణతో కలెక్టర్ నిశాంత్ కుమార్ తహసీల్దార్ కిషోర్ కుమార్ ని కలెక్టరేట్ కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా తహసీల్దారు వద్ద ఉన్న ప్రభుత్వ సిమ్ కార్డు, రెండు డిజిటల్ కీ లను ఉన్నతాధికారులకు స్వాధీనం చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు సమాచారం. బదిలీలతో సరి పెట్టకుండా అవినీతిని వెలికి తీసి కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజలకు అందుబాటులో భాస్కర్ ఆర్థోపెడిక్ ఆసుపత్రి.

**- తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కొనతం భాస్కర్ వెల్లడి.**
**- 24 గంటల్లో ప్రజలకు అందుబాటులో ఉంటా.**

**నెల్లూరు, ఏప్రిల్ 5, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రజలకు అందుబాటులో వైద్యులకు సరసమైన ధరలతో ఫీజు చెల్లిస్తే ఆర్థోపెటిక్ సేవలు అందించనున్నట్లు డాక్టర్ భాస్కర్ కొనతం వెల్లడించారు. ఈ మేరకు పట్టణంలోని జేమ్స్ గార్డెన్ థర్డ్ క్రాస్ రోడ్డు వెంకటరామపురం ఆపోజిట్ ఎస్సార్ ఎం ట్రావెల్స్ నెల్లూరు వన్ నందు నూతనంగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆర్థోపెడిక్లో విశేష అనుభవం ఉందని, ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతో అతి తక్కువ ఫీజులతో వైద్యులకు సేవ అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బదులుగా డాక్టర్ పోకల రవి హాజరయ్యారు.

ఆయన మాట్లాడుతూ డాక్టర్ భాస్కరరావు ఆర్థోపెడిక్ గా




మంచి వైద్యుడు అని గతంలో ఇందిరా బాగున్నావా వద్ద అనేక ఉచిత వైద్య సుబ్రహ్మణ్యం నిర్వహించారని ప్రతి శుక్రవారం ఈ హాస్పిటల్ నందు ఉచిత ఓపి సౌకర్యం ఉంటుందని దీన్నే పేస్ ఇంట్లో సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు

ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి పట్టణంలోని ప్రముఖులు,భాస్కరరావు శ్రేయోభిలాషులు, పట్టణంలోని వైద్యులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**తూర్పుగోదావరి/సీతానగరం/ఏప్రియల్ 06/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక కస్తూర్బా గాంధీ ఆశ్రమంలో సోమవారం రాజమండ్రి రామకృష్ణ మిషన్, వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం నందు డా. వై రామచంద్రరావు డా. రాయుడు శ్రీనివాస్, డా. రమేష్ బాబులచే 250 మందికి వైద్య సేవలు అందించారు. మెరుగైన చికిత్స అవసరమైన 12 మందిని వేమగిరిలోని పరమహంస యోగానంద కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ ప్రతినిధి జి. సుశీల, వై. వెంకట నారాయణ, కే. చిట్టిబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా, విమలాదేవి, కుసుమకుమారిలు శిబిరానికి ఆర్థిక సాయం అందించారు.

# సుప్రీం భారత్ గ్యాస్ ఏజెన్సీలో వింత ప్రతిపాదన అధికారులు తనిఖీలు చేపట్టాలి

**నరసాపురం ఏప్రిల్ 06**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మిషన్ హై స్కూల్ రోడ్లో ఉన్న సుప్రీం భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద వినియోగదారులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ప్రస్తుతం ఏర్పడ్డాయి. వివరాల్లోకి వెళితే యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత నెలకొందని అధ్యయనాలు చెబుతుంటే నరసాపురంలో గ్యాస్ కొరత లేదని అధికారులు చెబుతున్నారు. గ్యాస్ బుక్ చేసుకుని పది రోజులు అవుతున్న గ్యాస్ సిలిండర్ హోమ్ డెలివరీ అవ్వడం లేదని స్థానిక ప్రజలు వినియోగదారులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు.




గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్లి గ్యాస్ బండ తీసుకుందాం అనుకుంటే గ్యాస్ బుక్ చేసుకున్న పది రోజుల వరకు ఎల్పిజి గ్యాస్ బండ ఇవ్వడం కుదరదని గ్యాస్ బుక్ చేసుకున్న పది రోజుల తర్వాత ఉదయం ఎనిమిది గంటలకు వచ్చి క్యూ పద్ధతిలో వేచి ఉంటే గ్యాస్ బండ ఇచ్చే అవకాశం ఉంటుందని ఏజెన్సీ వర్గాలు తెగేసి చెబుతున్నాయి. అదేవిధంగా ఉజ్వల స్కీం లో అర్జీ పెట్టుకున్న లబ్ధిదారులకు అర్జీ పెట్టుకొని మూడు సంవత్సరాలు గడుస్తున్నా గ్యాస్ బండ ఇచ్చి గ్యాస్ పొయ్యి ఇవ్వలేదని కొందరు వినియోగదారులు మీడియా వద్ద వాపోతున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సమస్య పరిష్కరించి గ్యాస్ కంపెనీ సకాలంలో జరిగే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# గన్నవరం నియోజకవర్గంలో శాంతిభద్రతలపై ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సమీక్ష

**- నేర నియంత్రణే లక్ష్యంగా పనిచేయాలని పోలీస్ అధికారులకు ఎమ్మెల్యే యార్లగడ్డ ఆదేశం**
**- పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేసిన ఎమ్మెల్యే**
**- అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టవద్దని పోలీసులకు సూచన**





**గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరంనియోజకవర్గంలోశాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా పోలీస్ అధికారులు పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచించారు. సోమవారం ఉదయం పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలాలకు చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ**

నియోజకవర్గంలో పేకాట, క్రికెట్ బెట్టింగ్, కోడిపందాలు వంటి జూద కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించకుండా చట్టపరం గా కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో అక్రమాల నియంత్రణ కు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నియోజకవర్గంలో ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొంటూ ప్రధాన రహదారులు, జంక్షన్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించేలా చైతన్యం తీసుకురావాలని సూచించారు.

పోలీసులు ప్రజలతో స్నేహపూర్వకంగా మెలిగి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా పనిచేయాలని చెప్పారు. ప్రజల సహకారం లేకుండా నేరాల నియంత్రణ సాధ్యం కాదని, పోలీస్–ప్రజల మధ్య సమన్వయం పెంపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో ప్రజలు భయాందోళనలు లేకుండా ప్రశాంతంగా జీవించేలా శాంతిభద్రతలను కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఎమ్మెల్యే యార్లగడ్డ స్పష్టం చేశారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం డీఎస్పీ చలసాని శ్రీనివాస్, హనుమాన్ జంక్షన్ సిఐ రమేష్, గన్నవరం సిఐ శివ ప్రసాద్ , అన్ని స్టేషన్ల ఎస్ఐ లు పాల్గొన్నారు.

# మార్కాపురం ప్రమాద ఘటనలో మృతి చెందిన ఆత్మకూరి చిన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్.

## ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ



**నెల్లూరు, (ఉదయగిరి) జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ఇటీవల గత కొన్ని రోజుల కిందట మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన విషాదకర బస్సు ప్రమాదంలో కలిగిరి మండలం బొమ్మరాజుచెరువు గ్రామమునకు చెందిన ఆత్మకూరి చిన్నయ్య మృతి చెందిన విషయం విధితమే. వారి కుటుంబ సభ్యులను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు.

ఈ సందర్భంగా బాధలో మునిగిపోయిన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పుతూ, వారి దుఃఖాన్ని పంచుకున్నారు.

చిన్నయ్య ఆకస్మిక మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో తాను మరియు ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వం తరపున అందవలసిన అన్ని సహాయ సహకారాలను త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రతి సహాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

# ఉప్పు సత్యాగ్రహం ఉద్యమ స్ఫూర్తి తో ముందుకు సాగుతున్న శిక్షణ తరగతులు

**- శ్రమదానం చేసిన సర్వోదయ ప్రతినిధులు**
**- యోగాలో పాల్గొన్న ప్రతినిధులు**
**-అభ్యుదయ గీతాలతో హోరెత్తి పోయినాశిక్షణ తరగతులు**

**జనసముద్రం న్యూస్,సేవాగ్రాం,(విశాఖ బ్యూరో),ఏప్రిల్7,**

సర్వోదయ శిక్షణ తరగతులు అభ్యుదయ గీతాలతో మొదలయ్యాయి,,ప్రాంగణం మొత్తం అభ్యుదయ గీతాలతో హోరెత్తిపోయింది,సర్వోదయ కార్యాచరణ మరియు వివిధ అంశాల పైగ్రూప్ చర్చలు జరిగాయి,,సభ్యులు అందరూ ఉత్సాహంతో చర్చల్లో పాల్గొన్నారు,,అనంతరం తాము చర్చించిన అంశాలపై ప్రతినిధులకు వివరించారు,,అనంతరం చందన పాల్ సర్వోదయ భవిష్యత్తు లక్ష్యలపై ప్రతినిధులకు వివరించారు,,సర్వోదయ ప్రతినిధులు సమాజం లోని గిరిజనవాసి, ఆదివాసి,దళితవాసి,




మరియు సమాజం లోని ఇతర వెనుకబడిన తరగతుల ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలి అని చెప్పారు,,సర్వోదయ సభ్యులు శ్రమ దానం, భూదానం,తదితర కార్యక్రమాల్లో పాల్గొనాలి అని చెప్పారూ,,మహాత్మా గాంధీ ఇండియన్ ఒపీనియన్, ధైనిక్ భాస్కర్, హరిజన బంధు, తదితర పత్రికలను చదివేవారు అని చెప్పారు,,గాంధీజీ కీ సంబంధించిన చిత్రాల్ని డిజిటల్ స్క్రీన్ పై ప్రదర్శించారు,,భూదాన్ ఉద్యమం ఫలితంగా ఉత్తరప్రదేశ్ లోని చంభల లోయ ప్రాంతంలో డెక్కైట్లు తమ యొక్కదౌర్జన్యాలను వొదిలి జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పారు,,

భూదాన్ ఉద్యమ ఫలితంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నక్సలైట్ ఉద్యమం కొంతవరకు తగ్గుముఖం పట్టిందని చెప్పారు,

ఆధునిక భారత సమాజంలో మార్పుకు సంస్కృతి ప్రభావం అనే అంశం పై గ్రూపు చర్చలు జరిగాయి,, బొంబాయి నుంచి వొచ్చిన సర్వోదయ నాయకులు భారతీయ సమాజాం పై సంస్కృతి ప్రభావం అనే అంశం పై ప్రసంగించారు,,

అనంతరం సభ్యులు ప్రదర్శించినా కళారూపాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది,,

# అంచుల వారి పాలెం తిరునాళ్లలో మెగా ఆయుర్వేద ఆరోగ్య శిబిరం డాక్టర్ ఆర్ శ్రీనివ

**జనసముద్రం,నాయక్ :**

రాజుపాలెం మండలం అంచుల వారి పాలెం అమరలింగేశ్వర స్వామి తిరుణాల నందు పై అధికారులఎంశేఖర్‌రాజుప్రాంతీయఉపాసంచాలకు లు ఆదేశానుసారం డాక్టర్ ఆర్ శ్రీనివాస్ డాక్టర్ స్వర్ణలత డాక్టర్ కాంచన ప్రభుత్వ ఆయుష్ వైద్యాధి గార్ల ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల పైన ఆరోగ్యం పైన అవగాహన సదస్సు యోగా శిబిరము మరియు వైద్య శిబిరం డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యం పైన అందరూ అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత వాటి ప్రాముఖ్యత గురించి తెలియపరచి వేసవి కాలంలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు పిల్లలు వడదెబ్బ, నీరసం నుంచి తప్పించుకోవడానికి ప్రతిరోజూ 3-4లీటర్ల నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలి. ఎండలో వెళ్లేటప్పుడు రుమాలు చున్నీ టోపీ గొడుగు కాటన్ దుస్తులు, సన్‌స్క్రీన్ వాడాలి, మధ్యాహ్నం 11-5గంటల మధ్య బయటకు వెళ్లకపోవడం ఉత్తమం. పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం




ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు. తిరునాళ్లకు వచ్చిన భక్తులకు దీర్ఘకాలిక వ్యాధులకు తరుణ వ్యాధులకు వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు పిల్లలకు గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులను ముఖ్య అతిథి శ్రీనివాసరావు మండల అభివృద్ధి అధికారి మండల కూటమి నాయకులు సంజీవ నరసింహారావు తోట నరసయ్య విశ్వేశ్వర గుప్తా వెంకటేశ్వర్లు పద్మజ పాల్గొని ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది.

ఈ వైద్య శిబిరంలో సుమారుగా 370 మందికి వైద్య సేవలు అందించామని డాక్టర్ ఆర్ శ్రీనివాస్ తెలియపరిచారు

, .ఈ కార్యక్రమంలో ఎస్ లక్ష్మీనారాయణ కాంపౌండర్ వెంకటరామయ్య జీలాని ఎంఎన్ఓలు యోగా టీచర్లు పూర్ణ రమేష్ పద్మజ చేత యోగ చేయించడం జరిగింది ఎమ్ ఎల్ హెచ్ పి ఏఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు

# నెల్లూరు జిల్లాలో నాయకుల వారసులు ఎంట్రీ ఇస్తారా?

- రాజకీయ విశ్లేషకులు జోరుగా జరుగుతున్న చర్చ.
- ఎవరి నోట పడుతున్న అదే మాట.



**నెల్లూరు, ఏప్రిల్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నుంచి ప్రస్తుత శాసనసభ్యులు కోటంరెడ్డి. శ్రీధర్ రెడ్డి తన సోదరుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని బరిలో ఉంటాడని ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి బహిరంగంగా ప్రకటించారు. మహిళకు రిజర్వేషన్ అయితే తన కుమార్తె లక్ష్మీ హైందవి, మరో కుమార్తె వైష్ణవి, లేదా తన సోదరుడు కుమార్తె సాయి శశిధర్ రెడ్డి లో ఒకరికి టికెట్ ఇప్పించుకోవాలని జిల్లా రాజకీయాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. గత ఎన్నికల్లో ప్రచారం చేసిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కుమార్తె కైవల్య, శరిని, రాష్ట్ర మాజీ మంత్రి, సర్వేపల్లి శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పోలీ టు బీరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు శృతి రెడ్డి సైతం బరిలో ఉంటారని ఊహాగానాలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ రాబోయే ఎన్నికల్లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చాలా మార్పులు రానున్నాయి.

# చిన్న వెంకన్న సేవలో హైకోర్టు న్యాయమూర్తి .



**హైకోర్టు న్యాయమూర్తికి స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో**

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 6 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ వేణుతురుమల్లి గోపాల కృష్ణారావు కుటుంబ సమేతంగా సోమవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలుకుగా అనంతరం స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో యర్రం శెట్టి. భద్రాజి స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

ఈ క్రమంలో ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు తదితరులున్నారు.

# ఫిర్యాదుదారులు ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి.

## జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, ఏప్రిల్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు,డిఆర్ఓ విజయ్ కుమార్, , తెలుగు గంగ స్పెషల్ కలెక్టర్ హరిశ్చంద్రారెడ్డి తెలుగు గంగ స్పెషల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి, డి.పీ.ఓ వసుమతి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేఖర్ అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయనివాటినిపరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.

పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. కి- పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ అప్ లోడ్ విషయములో కొన్ని శాఖలు ఇంకా మొదలు పెట్టలేదని, మరికొన్ని శాఖలు వెనకంజలో ఉన్నాయన్నారు. శాఖల వారీగా సమీక్షించి ఈ నెల 8 వ తేది లోపు కి- పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన సూచించారు.

ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీల స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతోపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో ఫిర్యాదుల స్వీకరణ త్వరితగతిన పరిష్కారానికి డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసి అర్జీల సత్వర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

# డా"కాకాని తరుణ్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**06-04-2026: జనసముద్రం న్యూస్ ,**
**విజయవాడ ప్రతినిధి ,ఎన్టీఆర్ జిల్లా ,విజయవాడ**

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, గుణదల మండలం 3, 4 మరియు 5వ డివిజన్లలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. బీజేపీ శక్తి కేంద్ర ప్రముఖ్ డాక్టర్ తరుణ్ కాకాని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సతీష్ జస్తి, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాళ్లు మాధవి కె, సుభాషిణి పాలడుగు, సీనియర్ నాయకులు పీయూష్ దేశాయ్, బీజేపీ ఏపీ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు గంగాధర్, మండల అధ్యక్షులు పవన్, లవయ, తులసి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వం, ఏపీలో పి.వి.ఎన్. మాధవ్ నాయకత్వం రాష్ట్రంలో బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తున్నాయని డాక్టర్ తరుణ్ కాకాని పేర్కొన్నారు. అమరావతిని ఏపీ ఏకైక రాజధానిగా ప్రకటించడం, ప్రపంచ సంక్షోభ సమయంలోనూ వంట గ్యాస్ మరియు వాహన పెట్రోల్ సరఫరాకు ఎటువంటి అంతరాయం లేకుండా చూడటం వంటి చర్యలు సామాన్యులను ఎంతగానో ప్రభావితం చేశాయని ఆయన తెలిపారు.

# మొదటి ఆల్ ఇండియా ఇండోర్ రోయింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఊదర్ల విజయ్ ఎంపిక.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 6 ద్వారకాతిరుమల.**




ఒడిశా రాష్ట్రం కటక్‌లో, జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఈనెల 8 నుంచి 11వ తేదీ వరకు జరిగే మొదటి ఆల్ ఇండియా ఇండోర్ రోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 పోటీలకు ఏపీ రోయింగ్ టీం ఎంపికయ్యారని ఆంధ్రప్రదేశ్ స్కలింగ్ & రోయింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తరుణ్ కాకాని సోమవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రోయింగ్ టీం కోచ్ ఎల్ .త్రినాథ్, టీం సీనియర్ గా ఊదర్ల విజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ద్వారకాతిరుమలకు చెందిన ఊదర్ల విజయ్ మాట్లాడుతూ... 14వ సారీ జాతీయ స్థాయి పోటీలకు వెళ్లడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆంధ్రప్రదేశ్ స్కలింగ్ & రోయింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తరుణ్ కాకానికి, కోచ్ త్రినాథ్ కి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో రోయింగ్ క్రీడ అభివృద్ధి కొరకు తరుణ్ కాకాని, జిల్లాస్థాయిలో ఊదర్ల జోషి ఎంతగానో శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. రోయింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈ ప్రతిష్టాత్మక టోర్నీని నిర్వహిస్తోందన్నారు.ఏపీ రోయింగ్ టీమ్ కోచ్ ఎల్. త్రినాథ్ ఆధ్వర్యంలో వెళ్తున్న టీంకు తరుణ్ కాకాని , ప్రముఖులు , గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# నా భర్త ఆస్తి తనకు ఇప్పించవలసిందిగా ఓ మహిళ కలెక్టర్కు అర్జీ ద్వారా విజ్ఞప్తి



**నెల్లూరు, ఏప్రిల్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరు మండలం నార్త్ మోపూరుకు సచివాలయం పరిధిలోని చెరుకూరు. అనసూయమ్మ సోమవారం నాడు ప్రజా విజ్ఞప్తి వేదిక లో జిల్లా కలెక్టర్ హిమాంస శుక్లా కు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా ఆమె పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అల్లూరు మండలం నార్త్ మోపూరు సచివాలయ పరిధిలోని, సింగపేట గ్రామ రెవిన్యూ నందు సర్వే నెంబర్ 42 29 /1ఋ లో10.01 సెంట్లు భూమి పట్టా ల్యాండ్ కలిగి ఉంది. అయితే తన భర్త చెరుకూరి వెంకటేశ్వర్లు మరణించడం జరిగింది. తనకు ముగ్గురు కుమారులు ఉండగా మొదటి కుమారుడైన అతను ఫోర్జరీ చేసి వీలునామా రాయించుకుని ఆ భూమిని రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. కానీ భూమికి సంబంధించి ముగ్గురు కుమారులకు తనకు వారసత్వం ఉందని ఆ ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ భూ కబ్జా చట్టం యస్ యం త్రి ప్రకారం పెద్ద కుమారుడైన ఏం పేరు పెద్ద కుమారుడు చెరుకూరు వెంకట రవి కుమార్ దొంగ వీలునామా సృష్టించుకుని రిజిస్టర్ చేయించుకోవడం జరిగింది. ఈ భూమిని అదే గ్రామానికి చెందిన కుళ్ళ శ్రీనివాసులు కు లీజుకు అప్పగించడం జరిగింది చేసిన పని చట్ట విరుద్ధమని ఆమె ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. దీనిపై తమ ముగ్గురు కుమారులు సమానమైన ఆస్తిలో గతంలో వీలు నామా కూడా రాయించుకోవడం జరిగిందని ఆమె ఫిర్యాదుల ద్వారా పేర్కొన్నారు. ఆ భూమికి కానీ వారసురారులని ఆ భూమిని వారి ద్వారా నుంచి తనకు వచ్చే విధంగా రెవిన్యూ రికార్డులు మార్పు చేయించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె కలెక్టర్కు ఫిర్యాదు ద్వారా విన్నవించారు. తాను వృద్ధాప్య వయసులో పెద్దదాన్నని నేను అనేక పర్యాయములు దీనిపై స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలోనూ, రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలోనూ అధికారుల దృష్టికితీసుకోకపోయినాఅధికారులుపట్టించుకోవట్లేదు అని ఫిర్యాదులు వేడుకున్నారు. ఇప్పటికైనా తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# కుక్కునూరు మండల కేంద్రం లో ఘనంగా బి జె పి స్థాపన దినోత్సవ వేడుకలు.

## పాల్గొన్న జిల్లా మరియు మండల నాయకులు

**కుక్కునూరు, ది. 06 ఏప్రియల్ 2026,**
**జనసముద్రం ప్రతినిధి, మణికంఠ.**





కుక్కునూరు మండల కేంద్రం లో గల బి జె పి పార్టీ జెండా ప్రాంగణం లో బిజెపి 46 వ స్థాపన దినోత్సవ వేడుకలు పార్టీ నాయకులు, కార్యకర్తలు నడుమ ఘనంగా నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కే వి ఎన్ దొర జెండా ఆవిష్కరణ చేశారు. బిజెపి ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మనాచార్యులు మాట్లాడుతూ బిజెపి పార్టీ 1980 ఏప్రియల్ 06 న అటల్ బీహార్ వాజపేయి గారి ఆధ్వర్యంలో ప్రారంభించబడింది అని నాటి నుండి నేటి వరకు పార్టీ భారతదేశ అభివృద్ధి కోసం పని చేస్తున్నది అని తెలియజేసారు. పార్టీ పూర్వ మండల అధ్యక్షులు జిల్లా నాయకులు తూము వెంకన్న మాట్లాడుతూ బిజెపి పార్టీ స్థాపించిన నాటి నుండి దేశానికీ పార్టీ నాయకులు చేసిన సేవలు, కృషి నీ గురించి కొనియాడారు. నాయకులు, కార్యకర్తలు స్వీట్స్ పంచి పార్టీ ఆవిర్భావ వేడుకలు జరుపుకున్నారు. ప్రతి కార్యకర్త, నాయకుడు పార్టీ అభివృద్ధికోసంపనిచేయాలిఅని తీర్మానించుకున్నారు. ఈ కార్యాక్రమం లో సీనియర్ నాయకులు గుత్తా లక్ష్మణ రావు, బిక్కసాని బుచ్చయ్య చౌదరి, పొక్కుల నాగేశ్వరావు, మండల విగ్నేశ్వర రావు, ఎస్ టి సెల్ మండల అధ్యక్షులు బిట్టా అప్పారావు, మండల కార్యదర్శులు వేముల శేషగిరి యాదవ్, బాల మణికంఠ మరియు కార్యకర్తలు తంగేళ్లపల్లి నాగేశ్వరావు, మాదబత్తుల మణికంఠ, తదితరులు పాల్గొన్నారు

# సిబిఐ అధికారులమంటూ 'డిజిటల్ అరెస్ట్' మోసం: అంతరాష్ట్ర సైబర్ నేరగాడి అరెస్ట్

## మీడియా సమావేశంలో వివరాలు వెడించిన జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్








**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 06 ఏప్రిల్:**

కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులమంటూ ఫోన్ కాల్స్‌తో బెదిరించి, సామాన్యులను బురిడీ కొట్టిస్తున్న అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టును అన్నమయ్య జిల్లా పోలీసులు రట్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను, జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్, సోమవారం మదనపల్లి లోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు.

**రూ. 92 లక్షల భారీ మోసం**

మదనపల్లి టౌన్ అమ్మినేని వీధికి చెందిన ఆవుల విజయలక్ష్మి (73) అనే వృద్ధురాలిని నిందితులు టార్గెట్ చేశారు. ఆమెకు వీడియో కాల్ చేసిన దుండగులు తాము సిబిఐ, ఈడీ అధికారులమంటూ పరిచయం చేసుకున్నారు. ఆమె పేరు మీద డ్రగ్స్ కేసులు ఉన్నాయని, విచారణ పేరుతో 'డిజిటల్ అరెస్ట్' చేస్తున్నామని భయభ్రాంతులకు గురిచేశారు. కేసు నుండి బయటపడాలంటే డబ్బులు పంపాలని నమ్మించి, విడతల వారీగా మొత్తం రూ. 92,70,000/- (తొంబై రెండు లక్షల డెబ్బై వేల రూపాయలు) దోచుకున్నారు. మదనపల్లి 1 వ పట్టణ పోలీస్ స్టేషన్ లో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో విచారణ చేపట్టారు.

**కర్ణాటకకు చెందిన నిందితుడి అరెస్ట్**

ఈ నేరంలో కీలక పాత్ర పోషించిన కర్ణాటక రాష్ట్రం బళ్ళారి జిల్లా సిరిగుప్పకు చెందిన లింగబలిజ విరూపాక్ష (24) అనే నిందితుడిని సోమవారం మదనపల్లి-అంగళ్లు రోడ్డులోని ఆర్.కె. టైల్స్ సమీపంలో పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రూ. 10 లక్షల నగదు, ఒక మొబైల్ ఫోన్, సిమ్ కార్డును స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న ప్రధాన సూత్రధారుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

**నేరగాళ్ల మోసపూరిత పద్ధతి**

ఈ ముఠా కాంబోడియా, కువైట్ కేంద్రంగా పనిచేస్తున్న అంతర్జాతీయ సైబర్ ముఠాలతో సంబంధాలు కలిగి ఉంది. ఫేక్ ఎఫ్ఐఆర్‌లు, డ్రగ్ కేసుల పేరుతో బాధితులను భయపెట్టడం వీరి ప్రధాన వృత్తి. దోచుకున్న సొమ్మును తొలుత 'మ్యూల్' ఖాతాల్లోకి మళ్లించి, ఆపై ఏటీఎంల ద్వారా డ్రా చేసేవారు. సాక్ష్యాలు దొరకకుండా వాట్సాప్‌లో పంపిన డిపాజిట్ స్లిప్పులను వెంటనే డిలీట్ చేసేవారు. నగదును వివిధ వ్యాపారాల పేరుతో లేయరింగ్ చేసి మళ్లించేవారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:**

- జిల్లా ఎస్పీ.. ప్రభుత్వ సంస్థలు ఎప్పుడూ ఫోన్ కాల్స్‌లో డబ్బులు అడగవని, బ్యాంకు వివరాలు కోరవని ఎస్పీ స్పష్టం చేశారు. ఎవరైనా సిబిఐ లేదా ఇతర విభాగాల పేరుతో భయపెడితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

**పోలీసు బృందానికి ప్రశంసలు**

క్లిష్టమైన ఈ సైబర్ కేసును ఛేదించిన మదనపల్లి వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. రాజారెడ్డి, సైబర్ క్రైమ్ సీఐ మహమ్మద్ అలీ, ఎస్ఐ రహీముల్లా మరియు వారి బృందాన్ని, సైబర్ క్రైమ్ పోలీసులను ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కేసులో ప్రతిభ చూపిన పోలీసులకు నగదు రివార్డులు అందజేసి అభినందించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎం. వెంకటాద్రి గారు కూడా పాల్గొన్నారు.

# మొగల్తూరు పంచాయతీ ప్రత్యేక అధికారి గా బాధ్యతలు స్వీకరించిన త్రిశూలపాణి

**మొగల్తూరు ఏప్రిల్ 06**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా మొగల్తూరు ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి సోమవారం మధ్యాహ్నం గ్రామపంచాయతీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బొండాడ పరమానందరావు మరియు కార్యాలయ సిబ్బంది పూల బొకే అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి విలేకరులతో మాట్లాడుతూ మొగల్తూరు పంచాయతీ సిబ్బందికి ప్రత్యేక అధికారిగా తమ సహకారం ఉంటుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు గ్రామంలో అందరి సహకారం తీసుకుని సమర్థవంతముగా అమలు చేస్తానని తెలిపారు.

ప్రజలకు పారదర్శకమైన ప్రత్యేక పరిపాలన అందిస్తానని సమస్యలు యుద్ధ ప్రాతిపదికన వేగముగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. మొగల్తూరు గ్రామ ప్రజలకు వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూసేందుకు తగిన పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్య పంచాయతీ సిబ్బంది సహకారంతో తక్షణం పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మొగల్తూరు గ్రామపంచాయతీ కార్యదర్శి బొండాడ పరమానందరావు, సిబ్బంది పేరుపాలెం శ్రీను, మహేష్, హరి, రమేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం.

- వంద రోజులపాటు నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం.
- టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.




**నెల్లూరు రూరల్, ఏప్రిల్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని పోట్టేపాలెం గ్రామం, స్వర్ణాల చెరువు నందు నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.ఎన్నడూలేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు నీటి భద్రతను నీటి సంఘాల అధ్యక్షులు మరియు సభ్యులపై ఉంచడం హర్షచదగ్గ విషయం అని నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా వంద రోజులపాటు జరగనుందనీ. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం చెరువు పనులను గుర్తించడం, అనుమతులు మంజూరు చేయించడం, పనులు చేయడం, నివేదికలు మరియు పత్రాలను సమర్పించడం, అదేవిధంగా చేసిన పనులను ప్రజలందరికీ తెలియజేయడం. కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు అదేశాల మేరకు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నీటి భద్రత – సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో ప్రారంభించడం జరిగింది. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు.

రైతులకు ఇబ్బంది కలుగకుండా, భారీ వర్షాలు కురిసినా వర్షపు నీటిని చెరువులోకి చేరే విధంగా చేయడం, రైతులకు మేలు జరిగేలా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందనీ. భూగర్భ జలాలు కూడా పెరుగుతాయనీ.

కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం, ప్రజాప్రతినిధులను, ప్రజలను,రైతులనుఈ కార్యక్రమంలో భాగస్వాములు చేయడం చాలా సంతోషకరమనీ ఈ కార్యక్రమంలో చిన్నపాటి సాగునీటి చెరువుల పునరుద్ధరణ మరియు మరమ్మత్తు పనులు, చెరువులకు నీరు చేరే కాలువలను శుభ్రపరచడం, చెరువు కట్టలను బలోపేతం చేయడం, సమీపంలోని ఉన్న కాలువలను మరియు పై భాగపు చెరువులతో అనుసంధానం చేయడం, వరద నీరు మరియు వర్షపు నీరు చెరువుల్లోకి మళ్ళించే చర్యలు తీసుకోవడం, పచ్చదనం పెంపు కార్యక్రమాలు చేపట్టడం, కొత్త నీటి సంరక్షణ నిర్మాణాలు ఏర్పాటు చేయడం, ప్రతి గ్రామానికి నీటి భద్రత ప్రణాళిక మరియు నీటి బడ్జెట్ సిద్ధం చేయడం, అదేవిధంగా రైతులకు సాగు చేసేందుకు ఉపయోగపడే అనేక పనులను చేపట్టడం జరుగుతాయనీ కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు

ఈ కార్యక్రమంలో శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి, నెల్లూరు ట్యాంక్ కెనాల్ డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ ఏలూరు శివయ్య నాయుడు, మాజీ సర్పంచ్ ఏడుకొండలు, అనికేపల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడు పులి హరికృష్ణ యాదవ్, బి .రఘునాథరెడ్డి, పొన్నాల రామచంద్ర రెడ్డి, కందల హరి బాబు యాదవ్, నేరళ్ళ బాలకృష్ణ, ఫిరోజ్, నరసయ్య, జనని బాబు, జితేంద్ర బాబు పెంచలయ్య,కె. శివ కుమార్, కె. వెంకటరమణయ్య, జే.సురేష్, ఎన్. శ్రీనివాసులు, ఎన్. నరసయ్య, బి. పెంచలయ్య నరసింహ, ఎన్.వెంకటరమణయ్య, సుధీర్, చెంచయ్య, శ్రీనయ్య, రవి, గోపి, బాబు, కమూరు వెంకయ్య, వెంకటేశ్వర్లు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా నాయకులు మౌనిక కు పితృవియోగం

## మేడూరి సత్యనారాయణ భౌతిక దేహం ఆంధ్రా మెడికల్ కాలేజీకి అప్పగించిన కుటుంబ సభ్యులు

**జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఏప్రిల్7**

ప్రజానాట్య మండలి విశాఖ జిల్లా కార్యదర్శి ఎం చంటి సతీమణి ఐద్వా మద్దిలపాలెం నాయకురాలు అయిన మౌనిక తండ్రి మేదూరి సత్యనారాయణ భౌతిక దేహాన్ని ఆంధ్రా మెడికల్ కాలేజీ విద్యార్థుల పరిశోధనకై అనాటమి డిపార్ట్మెంట్ కు అప్పగించారు.

మౌనిక తండ్రి సత్యనారాయణ కేడి పేటలో జన్మించారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రాంతం. కమ్యూనిస్టు పార్టీ లో వీరి కుటుంబమంతా చేరి కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని గట్టి పరిచారు. సత్యనారాయణ పెద్ద కుమార్తె మౌనిక డి వై ఎఫ్ ఐ లో చేరి సీపీఎం ప్రాదిమిక సభ్యత్వం పొందారు. తరువాత ప్రజానాట్యమండలి కార్యకర్తగా ఉన్న (నేడు జిల్లా కార్యదర్శి) చంటికి ఇచ్చి ఆదర్శ వివాహం చేశారు. వీరి ఇంట్లో సుమారు 17 మంది కి ఈ రకంగానే వివాహాలు చేపట్టారు.

సత్యనారాయణ అయన సతీమణి లక్ష్మి సిపిఎం సానుభూతిపరులుగా కొనసాగుతున్నారు.



హైదరాబాదులో జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. పెద్దమ్మాయి మౌనిక, చిన్నమ్మాయి సుభాషిని, ముగ్గురు మనవళ్లు వున్నారు.

సిపిఎం సంతాపం : సత్యనారాయణ అకాలమరణం వార్త చాలా బాధాకరమణి సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి అన్నారు. సీపీఎం జోన్ కార్యదర్శి వి కృష్ణా రావు అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభలో జగ్గు నాయుడు పాల్గొని సత్యనారాయణ భౌతిక దేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కేడి పేట సిపిఐ నాయకులు మేకా సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్, కార్యదర్శి పి మణి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు రమణ, నాయకులు రాము, మౌలాలి, రమణి, సిపిఎం జోన్ నాయకులు అప్పలరాజు, నరేంద్ర, వెంకటరావు, కుమారి, ఐద్వా నాయకులు సుమిత్ర, భారతి, ఎస్ ఎఫ్ ఐ నాయకులు ఎల్ జె నాయుడు, అజయ్, వెంకటరమణతదితరులుపాల్గొని నివాళి అర్పించారు.

జ్యోతి బసు దేహదాన ప్రోత్సాహక సంస్థ అధ్యక్షులు ఎం అన్నపూర్ణ సారథ్యంలో దేహాన్ని మెడికల్ కాలేజీ కి అప్పగించారు. ఈ సందర్భంగా కాలేజీ ఎండీ డాక్టర్ లక్షణరావు, డాక్టర్ రాధ సత్యనారాయణ కుటుంబ సభ్యులకు సర్టిఫికెట్ అందజేశారు.

విద్యార్థుల పరిశోధన కోసం, విద్యార్థుల భవిష్యత్ కోసం తీసుకున్న నిర్ణయాన్ని అభినందించారు.

# కల్పనాయుని చెరువు మూలపల్లె లో నిర్వహిస్తున్న శ్రీ హనుమ సమేత సీతా రామ లక్ష్మణ గణపతి విగ్రహ కలశ ప్రతిష్టా మహోత్సవంలో శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6**

రామాపురం మండలం కల్పనాయుని చెరువు గ్రామం మూలపల్లె లో నిర్వహిస్తున్న శ్రీ హనుమసమేత సీతా రామ లక్ష్మణ గణపతి విగ్రహ కలశ ప్రతిష్టా మహోత్సవంలో భాగంగా సోమవారం నాడు ప్రారంభమైన పూజలలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి స్థానిక గ్రామ ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చాలన్న కలలు నెరవేరుతుండడం ఆనందంగా ఉందన్నారు. గత జగన్ ప్రభుత్వంలో రాయచోటి నియోజక వర్గంలో టిటిడి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలనుముంజూరుచేయించడంజరిగిందన్నారు. సి జి ఎఫ్ నిధుల ద్వారా రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం ఓబుల్ రెడ్డిగారిపల్లె లో



శ్రీరామదూత అభయ హస్త ఆలయానికి రూ 24 లక్షలు,సుద్దమల్ల గ్రామం చింతల వాండ్లపల్లె లోని కోదండ రామాలయం పునఃనిర్మాణానికి రూ 20 లక్షలు, నల్లగుట్టపల్లెలోని రామాలయం నిర్మాణానికి రూ 40 లక్షలు, కల్పనాయుని చెరువు హరిజనవాడ రామాలయంనిర్మాణానికిరూ20 లక్షలు,మూలపల్లెలో రామాలయానికి రూ 20 లక్షలునిధులును మంజూరు చేయించామన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 11 ఆలయాలకు నిధులను మంజూరు చేయించిన విషయాలను ఆయన గుర్తు చేశారు. అలాగే ధూప దీప నైవేద్యం పథకం క్రింద పలు ఆలయాల



అభివృద్ధికి కృషిచేశామన్నారు. శ్రీరాముని దయవల్ల ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా జీవించాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.

కల్పనాయుని చెరువు గ్రామంలోని మూలపల్లెలో రామాలయ నిర్మాణానికి రూ 20 లక్షల నిధులను మంజూరు చేయించడం తో పాటు ఆలయ నిర్మాణంలో మీవంతు కృషి ,సహకారం అభినందనీయమంటూ మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపి దుస్సాలువలుతో ఘనంగా సత్కరించారు.

# సమస్యను పరిష్కరించేలా చూడాలని దుర్గి ఎంపీడీవో కు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ విజ్ఞప్తి



**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, ఏప్రిల్ 6:**

ధర్మవరం బుగ్గ వాగు నుండి ముటుకూరు వచ్చే ఫిల్టర్ వాటర్ ఇనుప పైపు ఎస్సీ (మాదిగ)కాలనీలోని వాటర్ ట్యాంక్ దగ్గరలో ఊడిపోయి మురికి కాలువలో పడిపోయిందని, బుగ్గ వాగు నుండి వచ్చే ఫిల్టర్ వాటర్ కూడా సక్రమంగా రావడం లేదని సమస్యను పరిష్కరించాలని సోమవారం దుర్గి ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దుర్గి ఎంపీడీవో



పి.సుగుణ కు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అర్జీ అందజేశారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. గత కొంతకాలము నుండి ఈ సమస్య పెండింగ్ లోనే ఉన్నదని పలుమార్లు సమస్యను పరిష్కరించమని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు విన్నవించిన సమస్య పరిష్కారం కాలేదని బుగ్గ వాగు నుండి వచ్చే ఫిల్టర్ వాటర్ ఇనుప పైపు ఎస్సీ కాలనీలోని వాటర్ ట్యాంక్ దగ్గరలో ఓడిపోయి మురికి కాలువలో పడిందని దీనివల్ల మురికి కాలవలోని వాటర్ రోడ్ల మీదకు వస్తుందని దీనివల్ల కాలనీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మురికి నీరు రోడ్ల మీదికి రావడం వల్ల నడిచే క్రమంలో



కాలనీవాసులు పలు రకాల రోగాల భారీనపడే అవకాశం ఉందని వెంటనే ఈ సమస్యను పరిష్కరించేలా చూడాలని ఎంపీడీవోను కోరారు. ఈ సమస్యపై ఎంపీడీవో సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించేలా చూస్తానని తెలిపారు.

# యన్. టి.ఆర్. పశువైద్య కళాశాల, గన్నవరం వారి ఆద్వర్యంలో నలుపు రంగు బ్యాడ్జతో నిరసన కార్యక్రమం.

**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి**




శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం అనుబంధ యన్.టి.ఆర్. పశువైద్య కళాశాల, గన్నవరం మరియు భారత వెటర్నరీ అసోసియేషన్ (IVA) వారి సంయుక్త ఆద్వర్యంలో డాక్టర్ సమీక్ష రెడ్డి మరియు డాక్టర్ వైశాఖ్ విశ్వన్ మరణాలపై ఏప్రిల్ 6న నలుపు రంగు బ్యాడ్జతో నిరసన కార్యక్రమం డా. వై. రమణా రెడ్డి, అసోసియెట్ డీన్, యన్.టి.ఆర్. పశువైద్య కళాశాల, గన్నవరం వారి అధ్యక్షతన నిర్వహించారు. అసోసియెట్ డీన్ డా. వై. రమణా రెడ్డి మాట్లాడుతూ కర్ణాటకలోని త్యావరేకొప్ప టైగర్ అండ్ లయన్ సఫారీలో హిప్పోపోటమస్ దాడిలో మరణించిన డాక్టర్ సమీక్ష రెడ్డి, అలాగే గుజరాత్‌లోని జామ్‌నగర్ వంటారా వద్ద ఏప్రిల్ 2, 2026న ఏనుగు స్నానపు కుంటలో మృతదేహంగా కనుగొనబడిన సీనియర్ వెటర్నరీ డాక్టర్ వైశాఖ్ విశ్వన్ మరణాలపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. ఈ వరుస సంఘటనలు వెటర్నరీ వృత్తి వర్గాన్ని తీవ్రంగా కుదిపివేసి, అడవి జంతువులు మరియు బంధిత జంతు సంరక్షణ కేంద్రాల్లో పనిచేస్తున్న వెటర్నరీ డాక్టర్ల భద్రత, రక్షణ, మరియు పని పరిస్థితులపై అత్యవసర ఆందోళనలు వ్యక్తం చేయించాయి. భారత వెటర్నరీ అసోసియేషన్ (IVA) వారు, డాక్టర్ సమీక్ష రెడ్డి మరణంపై కాలపరిమితి ఉన్న న్యాయ విచారణను కోరుతూ, భద్రతా చర్యల లోపాలు, తగిన మౌలిక సదుపాయాల లేమి, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థల లేకపోవడం, ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న వెటర్నరీ డాక్టర్లకు తగిన రక్షణ లేకపోవడం వంటి తీవ్రమైన సమస్యలను ప్రస్తావించారు. వంటారా వద్ద డాక్టర్ వైశాఖ్ విశ్వన్ మరణం ఈ ఆందోళనలను మరింత బలపరిచి, తక్షణ సంస్థాగత సంస్కరణలు మరియు పారదర్శక విచారణ అవసరాన్ని స్పష్టంగా తెలియజేసింది. జూలు, సఫారీలు, రక్షణ కేంద్రాలు మరియు శరణాలయాల్లో పనిచేస్తున్న వెటర్నరీ డాక్టర్లకు తప్పనిసరి భద్రతా ప్రోటోకాళ్లు, అత్యవసర సిద్ధత వ్యవస్థలు మరియు తగిన సిబ్బంది నియామకం కల్పించాలి. ఒంటరిగా లేదా ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేస్తున్న మహిళా వెటర్నరీ డాక్టర్లకు ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేయాలి. మృతుల కుటుంబాలకు సంస్థాగత మద్దతు మరియు తగిన పరిహారం అందించాలి. ఈ కార్యక్రమంలో డా. వెంకట శేషయ్య, విధ్యార్ధి వ్యవహారాల సంబందిత అధికారి, డా. పి. వి. యస్. కిషోర్, ప్రొఫెసర్, డా. శ్రీదేవి, ప్రొఫెసర్ & హెడ్, డా. మస్తాన్ బి, అసిస్టెంట్ ప్రొఫెసర్, బోధన, బోధనేతర సిబ్బంది, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు చొరవ చూపాలి




**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు చొరవ చూపించాలని మాజీ డిసిసిబి డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి కోరారు. రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిరాయచోటి నియోజకవర్గం తెదేపా నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఆదేశాల మేరకు సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ క్రాంతి కుమార్ తో కలిసి ప్రజా సమస్యలపై ఆరాతిశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రెవిన్యూ కార్యాలయాలకు వచ్చే ప్రజల భూ సమస్యలు ఇతర సంబంధించిన సమస్యలు కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు అలాగే మండల పరిధిలోని దేవలంపల్లి ఉన్నత పాఠశాల సమీపంలోని ఉన్నా నరహరి బట్లవారిపల్లె, దేవలంపల్లే, అగ్రహారం లో ఉండే ప్రజల భూములకు దారి సమస్య ఉందని దీనిపైన రెవెన్యూ అధికారులు తక్షణం చొరవ తీసుకొని పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు

ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బడుగు వాసు,హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకట్రామరాజు,బీసీ నాయకులు బాబు స్టూడియో విజయ భాస్కర్, పఠాన్ సాదుల్ల,రవి ఆచారి, మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి,గురుమూర్తి, మాజీ డీలర్ వెంకటేష్, వల్లెపు నాగార్జున, తదితరులు పాల్గొన్నారు

# ఆందోళన కలిగించేలా డిప్యూటీ స్పీకరు వ్యాఖ్యలు

## మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు

**కంకిపాడు: జనసముద్రం ప్రతినిధి సురేష్**




రాష్ట్ర డిప్యూటీ స్పీకరు వంటి గౌరవప్రదమైన రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి ప్రవర్తన, వ్యాఖ్యలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు పేర్కొన్నారు. ఒక టెలివిజన్ చర్చ కార్యక్రమంలో శాసన సభ డిప్యూటీ స్పీకరు రఘురామ కృష్ణంరాజు మాట్లాడిన తీరు, ఉపయోగించిన భాష ప్రజా ప్రతినిధి హోదాకు తగదని మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దళితుల సమస్యలపై పనిచేస్తున్న సంఘాలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ధార్మిక అంశాలను ప్రస్తావిస్తూ సున్నితమైన విషయాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ద్వారా మత, కుల విభేదాలను రెచ్చగొట్టే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో సామరస్యాన్ని కాపాడాల్సిన నాయకులు వ్యక్తిగత దూషణలకు దిగటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇటీవల కొంతమంది వ్యక్తులపై 'అంతు చూస్తాను'వంటి హెచ్చరికలు ఇవ్వటం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారే అవకాశం ఉందని, ఇలాంటి వ్యాఖ్యలు తగవని సూచించారు. ఆకివీడు ఘటనలో అరెస్టులపై అనుమానాలు వ్యక్తం చేశారు. నిరపరాధులను ఇబ్బందులకు గురి చేయడం, విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడేయటం దురదృష్టకరమని పేర్కొన్నారు. పరీక్షలు రాయాల్సిన పదో తరగతి విద్యార్థులను అడ్డుకోవడం, మహిళలను అరెస్టు చేయడం అన్యాయమని ఆక్షేపించారు.

ఈ పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, హోంశాఖ స్పందించి వైఖరిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. మతం, కులం పేరుతో విభేదాలు సృష్టించే ప్రయత్నాలను తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్రంలో శాంతి సామరస్యాన్ని కాపాడాలని,రాజ్యాంగ విలువలను నిలబెట్టాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కృష్ణాజిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా నిడమర్తి నాగేశ్వరరావు





**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి**

కృష్ణా జిల్లా భారతీయ జనతా పార్టీ యస్.సి మోర్చా ప్రధాన కార్యదర్శి గా గన్నవరం కు చెందిన నిడమర్తి నాగేశ్వరావు నియమితులైనారు. ఈ మేరకు సోమవారం నాడు మచిలీపట్నం జిల్లా పార్టీ కార్యాలయం లో జరిగిన పార్టీ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం లో బి.జె.పి జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీ రామ్, జిల్లా మోర్చా అధ్యక్షులు విజేంద్ర చేతులు మీదుగా నియామక పత్రం అందజేశారు. గన్నవరం నియోజకవర్గం లో నిడమర్తి నాగేశ్వరావు సేవలను గుర్తించిన పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి బాధ్యత లను అప్పగించినట్లు శ్రీరామ్ తెలిపారు. రాబోయే రోజులలో బి.జె.పి పార్టీ ఔనత్యాన్ని చాటి బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు నాగేశ్వరావు కృతజ్ఞతలు. అలాగే ఓ బి సి మోర్చా అధ్యక్షులు గా మోర్ల మహీధర్ ను నియమించారు. ఈ కార్యక్రమం లో జిల్లా బి.జె.పి మాజీ ప్రధాన కార్యదర్శి శేషు కుమార్ పాల్గొన్నారు.

# ఇళ్లు కోల్పోతున్న వారికి 3 సెంట్ల స్థలం ఇవ్వాలి : మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

## నిడమానూరు నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని రూరల్ తహసిల్దార్ కు వంశీ వినతి

నిడమానూరు ఏప్రిల్ 06 ( జన సముద్రం ప్రతినిధి సురేష్ )
విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మిస్తున్న క్రమంలో కొన్ని ఇల్లు కోల్పోయే ప్రమాదంలో నిర్వాసితులు గన్నవరం మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీ మోహన్ ని కలసి విషయాన్ని తెలియజేయగా ఈరోజు విజయవాడ రూరల్ మండలం ఎమ్మార్వో ని నిర్వాసితులతో పాటు కలిసి ఈ బ్రిడ్జి నిర్మాణ దశలో ఇల్లు కోల్పోయే నిర్వాసితులకు ప్రభుత్వం తక్షణమేమూడుసెంట్లుఇళ్లనుకేటాయించవలసిందిగా స్థానిక చల్లపల్లి బంగ్లా రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ను కలిసి ఒక విజ్ఞాపన




పత్రాన్ని అందజేయడం జరిగింది.
అందుకు ఎమ్మార్వో స్పందిస్తూ ఎవరైతే ఇల్లుళ్ళు కోల్పోయే వాళ్ళు ఉన్నారో వారందరికీ తప్పకుండా ఇల్లుళ్లు కేటాయించి నిర్మాణానికి సహకరిస్తామని తెలియజేయడమైనది



ఈ కార్యక్రమంలో నిడమానూరు మాజీ సర్పంచ్ శీలం రంగారావు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వరరావు మరియు నిర్వాసితులు పాల్గొన్నారు.

# సూరంపల్లిలో నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

- **సాగునీటి వనరులను కాపాడుకోవడంలో రైతుల భాగస్వామ్యం కీలకం**
- **గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే సాగునీటి వ్యవస్థలు దెబ్బతిన్నాయి : యార్లగడ్డ**
- **కూటమి ప్రభుత్వం సాగునీటి వ్యవస్థల పునరుద్ధరణకు పెద్దపీట వేస్తోందని స్పష్టీకరణ**



గన్నవరం నియోజకవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్
సాగునీటి వనరులను కాపాడుకోవడంలో రైతుల భాగస్వామ్యం ఎంతో కీలకమని ప్రభుత్వ విప్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ పేర్కొన్నారు. గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో నీటి భద్రత - సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా గ్రామ చెరువులో పూడికతీత పనులను నీటి సంఘాల అధ్యక్షులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతు గత ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా సాగునీటి వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శించారు. కనీసం పూడికతీత పనులు కూడా చేయలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు
సారథ్యంలోని కూటమి ప్రభుత్వం చెరువుల పునరుద్ధరణ పనులు పూడికతీత పనులతో పాటు రైతంగానికి అండగా నిలిచేలా అనేక కార్యక్రమాలు చేస్తుందని వెల్లడించారు. రైతాంగానికి సాగునీరు సక్రమంగా అందాలంటే చెరువులు, కాలువలు బాగుండాలని, అందుకే తమ ప్రభుత్వం జల వనరుల పునరుద్ధరణకు అత్యంత ప్రాధాన్యత



ఇస్తోందని స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కను పొదుపుగా వాడుకుంటూ, పంట పొలాలకు నీరు అందేలానీటిసంఘాలప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. సామాన్యులకు, రైతులకు అండగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, సూరంపల్లి చెరువు అభివృద్ధి ద్వారా స్థానిక రైతులకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, నాగార్జునసాగర్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణ రావు, సూరంపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు పామర్తి సాంబశివరావు, నీటి సంఘ అధ్యక్షులు కాటూరి దానియేలు, తిరుపతి వెంకయ్య, మండల టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి రామినీడు బసవపూర్ణయ్య, మాజీ సర్పంచి లు దేవరపల్లి కోటేశ్వరరావు ఈలప్రోలు వాసు, బోడపాటి రవి, డీసీ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, జాస్తి విజయ భూషణ్ కుమార్, బండి భాస్కర్, అన్నే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# త్రాగునీటి అవసరాలకు 30 కోట్ల రూపాయల నిధులు:ఎమ్మెల్యే కాకర్ల సురేష్

నెల్లూరు,, (ఉదయగిరి)
ఏప్రిల్ 6, జనసముద్రం జిల్లా ప్రతినిధి
జలం,జీవం.అనే నానుడిని నిజం చేస్తూ, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉదయగిరి నియోజకవర్గంలో త్రాగునీటి, సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలకు సురక్షితమైన జలాన్ని అందించాలనేలి సదుద్దేశంతో నిర్మాణాత్మక ముగా కృషి చేస్తున్నారు. ఈ బృహత్ జలసిరిలో భాగంగా వింజమూరు చెరువు అభివృద్ధికి 37 కోట్ల రూపాయల నిధులు విడుదలయ్యాయి. ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు వింజమూరును సందర్శించిన నేపథ్యంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అభ్యర్థనను మన్నించి 37 కోట్ల రూపాయలను వెనువెంటనే మంజూరు చేశారు.
వింజమూరు చెరువు అభివృద్ధి పనులు ఈ ఏడాది అక్టోబర్ నాటికి పూర్తి కానున్నాయి. దీంతో వింజమూరులో త్రాగు.. సాగునీటికి ఏలాంటి ఇబ్బందులు ఉండవు. అదేవిధంగా ఉదయ గిరి నియోజకవర్గం లో పలు చెరువుల అభివృద్ధికి ;30




కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి. వీటితోపాటు 23. పనులు పూర్తి చేయడానికి ;23 కోట్ల నిధులు అందుబాటులోకి వచ్చాయి. గత వర్షానికి దెబ్బతిన్న చెరువులను మరమ్మత్తు చేయడానికి యుద్ధ ప్రాతిపదికన 12. కోట్ల రూపాయల నిధులు విడుదల చేయబడ్డాయి
తాగునీటికి30 కోట్ల రూపాయలు మంజూరు కాగా, ఒక్క జలదంకి మండలంలోని గ్రామాల్లో త్రాగునీటి వసతికి 10 కోట్ల రూపాయలు, నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని గ్రామాల్లో త్రాగునీటి సౌకర్యానికి 20. కోట్ల రూపాయలను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఖర్చు చేయనున్నారు
ఓఎన్ఎమ్ఆర్ నిధులు .3. కోట్ల రూపాయలు విడుదలయ్యాయి. గ్రామాల్లో ఆర్ఆర్ ఆర్ నిధులు అందుబాటులోకి వచ్చాయి. ఉదయగిరిలో నీటి సమస్యకుపూర్తి స్థాయిలో చెక్ పెట్టాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండికోట్లాదిరూపాయలనిధులను రాబడుతున్నారు. ఈ నిధులతో ఉదయగిరి నియోజకవర్గంలో త్రాగునీటి, సాగునీటి సమస్యలు పూర్తిగా నివారించబడతాయి పెద్ద ఎత్తున త్రాగు, సాగునీటికి నిధులు కేటాయించేలా కార్యాచరణను చేపట్టిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పనితీరును ఇటు ప్రజలు, అటు సాగునీటి సంఘాల బాధ్యులు కొనియాడుతున్నారు

# మన ఊరు మన జెండా" కార్యక్రమం విజయవంతం



బెలుగుప్ప జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా "మన ఊరు మన జెండా" కార్యక్రమాన్ని బెలుగుప్ప మండల కేంద్రం మరియు ఎర్రగుడి గ్రామంలో ఘనంగా నిర్వహించారు.
**ఈ సందర్భంగా నూతన పార్టీ జెండాను ఆవిష్కరించారు.**
ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కే. రామాంజనేయులు, కార్యక్రమం కో-కన్వీనర్ కే. గోపాల్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షుడు పూజారి మధు, బీసీ మోర్చా సభ్యులు బోయ వెంకటేశ్, బోయ ప్రతాప్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పూజారి మధు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సూచన మేరకు "మన ఊరు మన జెండా" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గ్రామానికి చేరేలా కృషి చేస్తామని అన్నారు.
మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధిని గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ప్రతి బీజేపీ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.
మండలంలోని భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగురవేసి కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపుతామని తెలిపారు. అలాగే దేశాభివృద్ధి, పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జగిలి రాచరాయుడు భౌతిక కాయానికి నివాళులర్పించిన యనమల మదన్ మోహన్

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6
లక్కి రెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం ఈడిగపల్లెకు చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త జగిలి రాచరాయుడు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి నివాళులర్పించిన, అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసిన టిడిపి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు



# సీపీఐ పార్టీ లో చేరిన గిరిజనలు



జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 06 పుల్లల చెరువు.
మండలంలోని చిన్న పి ఆర్సీ తండాలోని గిరిజనలు సీపీఐ పార్టీలో జిల్లా కార్యదర్శి నారాయణ, మండల సీపీఐ పార్టీ మండల కార్యదర్శి గురునాథం ఆధ్వర్యంలో 20 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని పార్టీ అభిమానంతో నే పార్టీలో చేరుతున్నామని తెలిపారు దేవసోత్ వెంకటేశ్వర నాయక్, దేవసోత్ హనుమ నాయక్, బాలు నాయక్, చిన్ని నాయక్, సేవేరి బాయి, పీకి బాయి, మిగ్లీ బాయి, భానవత్ లక్ష్మీ నాయక్, చిన్న మంత్రు నాయక్, వాడితే శక్రు నాయక్, కృష్ణ నాయక్, భానవత్ భామ నాయక్, సాధు బాయి, శివ నాయక్, నాగు నాయక్, నాగ నాయక్, హరిలయ నాయక్, రాముల నాయక్, వస్త్రం నాయక్, మంత్రి బాయి పలువురు సీపీఐ పార్టీ లో చేరారు.

# రోడ్లపై ఆవుల మందల కారణంగా ప్రమాదాలు జరుగుతుండడంతో ఎస్సై చొరవతో గోశాలకు తరలించిన ఆవులు






రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 6
రామాపురం మండలం గువ్వల చెరువులో రోడ్డుకు అడ్డంగా ఆవులను యజమానులు వదిలేసి ఉండడంవల్ల నిత్యమువాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నడంతో రామాపురం ఎస్ఐ శివకుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని గోల చెరువు బస్టాండ్ లో ఉన్న నాలుగు ఆవులు ఒక దూడను గోశాలకు తరలించారు ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ గువ్వలచెరువు బస్టాండ్లో రోడ్డుకు అడ్డంగా ఆవులు ఉండటం వల్ల వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని ఇదివరకు చాలా సార్లు ఆవుల యజమానులను హెచ్చరించిన వారు
పట్టించుకోలేదని అందువలన ఆవులను ఈరోజు గోశాలకు తరలించినట్లు చెప్పారు

# మాజీ ఎమ్మెల్యే కుర్రి పున్నారెడ్డిని పరామర్శించిన మధుబాబు



జనసముద్రంన్యూస్,వెల్దుర్తి మండలం, ఏప్రిల్ 6;
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం లోని శిరిగిరిపాడు గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కుర్రి పున్నారెడ్డి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని తెలుసుకొని, ఆయనను పుడా ఛైర్మన్ చిరుమామిళ్ళ మధుబాబు పరామర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మధుబాబు తోపాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని మించి మార్కెట్ ఫీజు వసూలు చేసిన మార్కెట్ దుర్గా పార్వతి మధుబాబు కమిటీ కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్





జనసముద్రం న్యూస్ చింతలపూడి ఏప్రిల్06
చింతలపూడి మార్కెట్ కమిటీ జిల్లాలోని 8.5 కోట్ల రూపాయలు మార్కెట్ ఫీజు వసూలు చేసి అగ్రస్థానాన్ని నిలిచిందనిరోషన్‌కుమార్ పాలకవర్గాన్ని అభినందించారు సోమవారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో జరిగిన పాలకవర్గ సమావేశంలో గౌరవాధ్యక్షుని హోదాలో శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటి మూడు స్థానాల్లో చింతలపూడి నిలవాలని ఆ విధంగా పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు
రాష్ట్రంలో పెద్ద మార్కెట్ ఉన్న కమిటీల పనితీరును భౌతికంగా పరిశీలించి చింతలపూడి కమిటీ ఆదాయం మరింత పెంచే విధంగా కృషి చేయాలన్నారు
. లిఏడు చెక్పోస్ట్ ద్వారా 5:30 కోట్లు, కార్యాలయం ద్వారా మూడు కోట్లు వెరసి 8.5 కోట్లు వసూలు చేశామని AMC చైర్మన్ దుర్గా పార్వతి మధు బాబు చెప్పారు. వైస్ చైర్మన్ మరియు సమావేశంలో మార్కెటింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు.

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ఆశ్రమం అవసరాలకు 100 కేజీలు మామిడికాయలు విరాళం

## మండి నంబర్ -06 యజమాని చమర్తి .నరేంద్ర రాజు





**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 06**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ప్రపంచ గుర్తింపు కలిగిన రైల్వేకోడూరు మామిడికాయల యార్డుల మండి షాప్ నెంబర్ –06 యజమాని చమర్తి నరేంద్ర వర్మ ఓబులవారిపల్లి మండలం పెద్ద ఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం అవసరాలకు 100 కేజీల మామిడికాయలను జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం కు విరాళంగా అందించి మానవత్వం చాటుకున్న మామిడికాయల మండి షాప్ నెంబర్ 6 యజమాని చమర్తి నరేంద్ర రాజు

ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి ఆశ్రమం అవసరాలకు ఉపయోగపడు నిత్యవసర సరుకుల రూపేనా వస్తువుల రూపేనా స్వయంగా అందించి ప్రతి ఒక్కరూ మంచి ఆదరణ హృదయంతో మానవత్వం చాటుకునే గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ బృందం ప్రత్యేకంగా తెలిపారు

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్లు 9703105755,8919311024,9030068619,8501005384, 789363901,9440883354.

# 'నీటి భద్రత' 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రారంభం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 06/ జనసముద్రం న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నీటి భద్రత – సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లాలో ఘనంగా ప్రారంభమైంది. ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల పాటు కొనసాగేలా చెరువుల పునరుద్ధరణ, భూగర్భ జలాల పెంపును లక్ష్యంగా పెట్టుకున్నారు. సోమవారం సీతానగరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం. భారతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ పనుల గుర్తింపు (ఏప్రిల్ 15 లోపు), అనుమతులు, క్షేత్రస్థాయి అమలు మరియు తుది నివేదికల సమర్పణతో ఈ కార్యక్రమం సాగుతుందని, చిన్నపాటి చెరువుల మరమ్మత్తులు, కాలువల పూడికతీత, వరద నీటి మళ్లింపు మరియు పచ్చదనం పెంపు వంటి పనులు చేపట్టడం జరిగిందని, భూగర్భ జల మట్టాన్ని 3 నుండి 6 మీటర్ల మధ్యకు తీసుకురావడం, ముఖ్యంగా 15 మీటర్ల కంటే లోతుగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సత్యవతి మరియు సాగునీటి సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ఏప్రియల్ 06/ జనసముద్రం న్యూస్ :**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సీతానగరం మండలం వెదుళ్ళపల్లి గ్రామం నందు మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి పార్టీ జెండాను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి మట్టాడి వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గూడపాటి జయరామ్, పెరుగు శ్రీను, ఓబీసీ మోర్చా జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దాసరి సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి జి.ఎస్.ఎన్ లక్ష్మణరావు, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కండవల్లి సాయి, మట్టడి రామ తులసి దేవి, కే. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరులో రైతు సమస్యలపై ధర్నా







**జనసముద్రం న్యూస్ ,ఏప్రియల్ 06:**

ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గ్రామాల్లో రైతులకు తలెత్తిన భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఏపీ రైతు సంఘం (AIKS) ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా రైతులు తమకు ఎదురవుతున్న భూ సమస్యలను వివరించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం ఎమ్మిగనూరు నియోజకవర్గ సమితికి చెందిన సభ్యులు, రైతులు పాల్గొన్నారు. రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని వారు అధికారులను కోరారు.

# తమపై దాడి చేసిన వారిని శిక్షించండి

## అమడగూర్ మండల తహాశీల్దార్ కార్యాలయంలో పీజీఅర్ యస్ లో మండల అధికారులకుఫిర్యాదు

**ఏప్రిల్ ఆరవ తేదీ2026 సోమవారం,జనసముద్రం న్యూస్**

శ్రీ సత్యసాయి జిల్లా,అమడగూరు మండలం,కొట్టువారిపల్లి పంచాయితీ,జవకల గ్రామానికి చెందిన సప్పిడి.నిర్మలమ్మ(38) భర్త సప్పిడి.నరసింహులు(45)వీరు మాట్లాడుతూ 25/02/2026 బుధవారం నాడు సాయంత్రం 9:30 గంటల సమయంలో మా ఇంటివెనుక గల కోడిగుడ్లు.జయరామ్ తండ్రి లేట్ వెంకటరమణ ఇంటిముందు వీధిలో పెద్ద పెద్ద అరుపులతో శబ్దం వస్తుండడంతో నేను నా భర్త అయిన నరసింహులు మేము వెళ్లి అరుస్తున్నతున్నటువంటి బుడిగి.దర్శన్ s/o బుడిగి.రమణ మరియు బుగిడి.రమణ s/o బి.పెద్ద గోవిందు ను వెళ్లి ఎందుకు అరుస్తున్నారు అని నేను నా భర్త అడగగా అందుకు దర్శన్,అతని తండ్రి రమణ ఇద్దరూ నువ్వెంది మాదిగ లంజా,మాదిగ నాకొడకా అని ఏ మాత్రం మర్యాదగా మాట్లాడకుండా నీకెంది రా చెప్పేది,నువ్వేవతివి ఎవడివి అడగడానికి అని నా నా భూతులతో తిట్టి నన్ను జుట్టు పట్టుకొని ఈడ్చి కొట్టినారు.నా భర్తను చెప్పుకాలితో తన్నినారు.గుండు రాళ్లతో మమ్మల్ని చంపేందుకు నా భర్త తలపై గట్టిగా కొట్టారు.పక్కనే ఉన్నటువంటి గ్రామస్తులు అందరూ దర్శన్,అతని తండ్రి రమణ కు సర్ది చెప్పినా వారిని కూడా తిడుతున్నారు.తర్వాత మాకు ప్రాణభయంతో ఇంటికి వెళ్ళిపోయినాము.కావున పై విషయంపై తమరు విచారించి దర్శన్ మరియు అతని తండ్రి రమణ నుండి మా కుటుంబానికి ప్రాణ హాని ఉన్నదని వీరి మీద చర్యలు తీసుకోవాలని తహాశీల్దార్ గారిని కోరామని,ఇది వరకే అమడగూరు పోలీస్ స్టేషన్లో 26/02/2026 న ఫిర్యాదు చేశామని వారు మాకు న్యాయం చేయలేదని తహాశీల్దార్ కు తెలిపారు.మా సమస్య విన్న ఆర్ఐ , తహాశీల్దార్ , మీటింగ్ కి వెళ్లారని యస్ఐ గారికి ఫార్వర్డ్ చేశామని తప్పకుండా మీకు న్యాయం చేస్తారని వెళ్తామన్నారు.అయితే గత నెల రోజులుగా దళితులు ఎస్పీ,డిఎస్పీ, సిఐ పోలీసుల చుట్టూ తిరుగుతున్నా దాడి చేసిన వారిమీద చర్యలు తీసుకోకపోవడం పై దళిత సంఘాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి.ఇప్పటికైనా మాపై దాడి చేసిన వారిపై కేసు ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేసి మాకు న్యాయం చేయాలని బాధితులు నిర్మలమ్మ,నరసింహులు కోరుతున్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ జారీ.



- నిరంతరం అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ
- సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక

**హైదరాబాద్, ఏప్రిల్ 6 :**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్. ప్రియాంక గారు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియపై ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలపై జర్నలిస్టులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కమిషనర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను ఈ నెల 10వ తేదీన జరిగే రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కమిటీ సమావేశంలో స్క్రూట్నీ చేసి అర్హులైన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులను మంజూరి చేస్తూ నూతన కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అర్హులైన జర్నలిస్టు ఆన్లైన్ లో తమ దరఖాస్తులను అప్లోడ్ చేసుకోవాలని, ఏప్రిల్ మాసంలో అక్రెడేషన్ జారీ ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని, కమిషనర్ సిహెచ్. ప్రియాంక ప్రకటనలో తెలిపారు. అదేవిధం జిల్లా స్థాయిలో కూడా ఈనెలలోనే జిల్లా కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేసి అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ లు జారీ చేయడం జరుగుతుందని, కావున జిల్లాలో జిల్లా స్థాయి దరఖాస్తు చేసుకొనే అర్హులైన జర్నలిస్టులు వెంటనే తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.

# ఆధ్యాత్మిక విశ్వ నగరంగా ఒంటిమిట్ట

- మూడు నెలల్లో శ్రీరామ ఎత్తిపోతల పథకం 12 కోట్లతో పూర్తి
- భక్తుల కోసం 17 కోట్లతో 100 గదుల కాటేజీ నిర్మాణం
- అందరి సహకారంతోనే శ్రీరామ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవం గా పూర్తి
- ముఖ్యమంత్రి చంద్రబాబుకు,అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు
- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 6:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో శ్రీరామ పుణ్యక్షేత్రం ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, అందరిసమన్వయం తో జిల్లా అధికార యంత్రాంగం టీటీడీ ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయడం సాధ్యమైందని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు.

సోమవారం నాడు ఒంటిమిట్ట నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒంటిమిట్ట ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పక్కా ప్రణాళికను సిద్ధం చేశారని చమర్తి పేర్కొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా ఒంటిమిట్ట ను అభివృద్ధి చేస్తామని సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు.

మూడు నెలల్లో ఒంటిమిట్ట మండలంలో వ్యవసాయ రంగానికి ప్రాణప్రదమైన శ్రీరామ ఎత్తి పోతల పథకాన్ని 12 కోట్ల రూపాయలతో పూర్తి చేసేందుకు సీఎం ఆదేశాలు ఇచ్చారన్నారు.

అదేవిధంగా ఒంటిమిట్టలో భక్తులకు కనీస సౌకర్యాలు కోసం కాటేజీ నిర్మించేందుకు 17 కోట్లతో వంద గదుల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

అంతేకాకుండా 20 కోట్లతో ఒంటిమిట్ట చెరువులో ఐలాండ్ తరహాలో జాంబవంతుని విగ్రహంతో పాటు శ్రీరాముని విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే జాతీయ రహదారి నుంచి ఒంటిమిట్టకు అనుసంధించేలా ఫ్లైఓవర్ నిర్మాణాన్ని కనెక్టివిటిని చేయాలని సీఎం ఆదేశించారన్నారు.

రానున్న రోజుల్లో ఒంటిమిట్టను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సీఎం సిద్ధంగా ఉన్నారన్నారు.

ప్రధానంగా ఆధ్యాత్మిక నగరంగా ఎకనమిక్ జోన్ గా ఒంటిమిట్టను అభివృద్ధి చేసి ఇక్కడ ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామన్నారు.

ఒంటిమిట్ట చేనేత క్లస్టర్ అభివృద్ధితోపాటు, ఇక్కడ ప్రజలు గల్ఫ్ దేశాలకు వెళ్లకుండా ఇక్కడే ఉపాధి చూసేలాచర్యలుతీసుకోవాలనిసీఎంఆదేశించారన్నారు .రాష్ట్ర ప్రజల కు శ్రీరాముని దీవెనలు అన్ని విధాల ఉండడం వల్లే శ్రీరాముని బ్రహ్మోత్సవాలు రాష్ట్ర ప్రభుత్వం న భూతో న భవిష్యత్ నిర్వహించడం సాధ్యపడిందనీ ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఒంటిమిట్ట మండల టిడిపి అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి కార్యదర్శి ఆలూరి వెంకటసుబ్బయ్య క్లస్టర్ ఇంచార్జి తుమ్మలకుంట ఈశ్వరయ్య టిడిపి సీనియర్ నాయకుడు బొబ్బిలి రాయుడు సాలా లా బాద్ బుజ్జి నరసింహ గఫూర్ నరసింహులు కట్ట సుబ్బరాయుడు పుల్లారెడ్డి శ్రీహరి చింత గింజల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నీటి భద్రతలకు ఉద్యమించాలి..!

- పిన్నెల్లి మోసం.. రైతుల పాలిట శాపం..!
- వరికపూడిశెలకు మరిన్ని అనుమతులు అవసరం : ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**జనసముద్రంన్యూస్,మాచర్ల , ఏప్రిల్ 6 ;**

అడుగంటుతున్న నీటి భద్రతకు ప్రజలందరూ ఉద్యమించాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. సోమవారం స్థానిక జమ్మలమడక రోడ్డులో ఉన్న చంద్రవంక బ్రిడ్జిపై రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మైనర్ ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నీటి భద్రత సాగునీటి సంఘాల బాధ్యత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన అనేక సంరక్షణ చర్యలు చేపట్టిందన్నారు. గ్రామ, పట్టణాల పరిధిలో ఉన్న అనేక వాగులు, కుంటలు, చెరువుల పూడికను తీసి, శుభ్రమైన జలాలను నింపి ఉంచితే, ఆ ప్రాంతాల్లో భూగర్భ జలాల స్థాయి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.

వంద రోజులు పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుందని, అందుకుగాను ప్రభుత్వం ఒక ప్రత్యేకమైన బడ్జెట్ ను రూపొందిస్తుందని చెప్పారు.

**వరికపూడిశెలకు మరిన్నీ అనుమతులు అవసరం..!**

పల్నాడు ప్రజల జీవనాడి వరికపూడిశెల నిర్మాణానికి మరిన్నీ అనుమతులు అవసరమని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. ఇప్పటికే ఫారెస్ట్ అమతులు వచ్చాయని, పర్యావరణ, కేంద్ర జలవనరులు వంటి మరో 8 రకాల అనుమతులు అవసరమని చెప్పారు. అవన్నీ యుద్ధ ప్రాతిపదికన తీసుకొచ్చి, పనులను ప్రారంభించి, ప్రాజెక్టును పూర్తి చేస్తామని తెలిపారు.

అవగాహన లేని కొంతమంది వైసీపీ నాయకులు అనుమతులు మేమే తెచ్చామని ఒదరకొడుతున్నారని విమర్శించారు.

**పిన్నెల్లి మోసం.. రైతుల పాలిటి శాపం..!**

రెండు దశాబ్దాలుగా వరికపూడిశెల నిర్మిస్తాం, అలా నిర్మించుకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న నమ్మబలికి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన మోసం నేడు రైతుల పాలిట శాపంగా మారిందని ఎమ్మెల్యే జూలకంటి అభిప్రాయపడ్డారు. ఐదేళ్లు అధికారంలో ఉండి నియోజకవర్గాన్ని గాలికి వదిలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 22 నెలల కూటమి ప్రభుత్వంలో జరిగిన నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధిలో 1 శాతం అభివృద్ధి కూడా చేయలేదని విమర్శించారు.

సాగు, తాగు నీటి ప్రాజెక్టలకు, మౌలిక వసతులు సదుపాయాలకు వేల కోట్లు వెచ్చించి అభివృద్ధి చేశామని వివరించారు.

ఈ కార్యక్రమంలో మైనర్ ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అగ్రహారం గ్రామంలో మంచినీటి కొరత బుట్టా ఫౌండేషన్ తక్షణ స్పందనతో ఉపశమనం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి,తేదీ: 06-04-2026**
**గోనెగండ్ల మండలం, కర్నూలు జిల్లా**

గోనెగండ్ల మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గమ్మ దేవర సందర్భంగా తీవ్ర మంచినీటి కొరత నెలకొని గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఈ సమస్యను స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ రంగారెడ్డి, మాల ముని, నుకుల వెంకటేష్, నుకుల శేఖర్, ఉపేంద్ర, మాల పెద్దయ్య, మనోహర్, జయరాం, రంగస్వామి, రాజు, ఇమ్మనియల్, వెంకటరాముడు తదితరులు కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక దృష్టికి తీసుకువెళ్లారు.

సమస్యపై వెంటనే స్పందించిన బుట్టా రేణుక, తమ భర్త మరియు బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివ నీలకంఠకు సమాచారం అందించారు.

దీనిపై స్పందించిన బుట్టా శివ నీలకంఠ, బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తక్షణమే మంచినీటి ట్యాంకర్లను అగ్రహారం గ్రామానికి పంపించి, గ్రామ ప్రజలకు తాత్కాలికంగా తాగునీటి సౌకర్యం కల్పించారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యను పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకున్న బుట్టా రేణుక మరియు బుట్టా ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





# అటవి భూమి నుంచి విముక్తి కలిగించాలి

## రెవిన్యూ భూమిలో అక్రమదారులను తొలగించి గిరిజనులకు పట్టాలు ఇవ్వాలి :-సీపీఐ డిమాండ్



**పుల్లలచెరువు జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 7**

మండలంలోని చిన్న పిఆర్సీ తండాలో ఇంటి స్థలాల కోసం ఇంటి నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సీపీఐ మండల కార్యదర్శి జివి గున్నాధం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కాపురం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ యర్రగొండపాలెం నియోజకవర్గానికి పూల సుబ్బయ్య ఎమ్మెల్యేగా పనిచేసి ఎన్నో సేవలు ఈ ప్రాంతానికి అందించారని అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గం కమ్యూనిస్టు పార్టీకి కొత్త ప్రాంతం కాదని నిరంతరం సమస్యల కోసం సమస్యలు పరిష్కారం కోసం ప్రజల పట్ల నిరంతరం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. ఏఐటియూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ ఇల్లు నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో1,80,000ఇస్తామనివిఫలమైందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ లకు 50 సంవత్సరాల నిండితే పెన్షన్ పథకాన్ని అమలు చేస్తామని, ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు అర్హులైన వారికి ఇస్తామని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని విమర్శించారు. గిరిజన గూడెం లో సరైన సైడ్ కాలువలు లేక మంచినీటి వసతి రోడ్డు నిర్మాణాలు, వైద్య సదుపాయాలు అధ్వానంగా నేటికి ఉన్నాయని ఆయన అన్నారు. సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కెవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ఆనాడు సీపీఐ మాజీ ఎమ్మెల్యే పూల సుబ్బయ్య ఈ ప్రాంతానికి అడవిలో జంతువులు మేతకు వెళ్తే ఆనాడు అటవి శాఖ అధికారులు పుల్లరి అనే పేరుతో మూగజీవులకు జరిమానా విధించిందే వారని సీపీఐ పోరాటం వలనే పుల్లరి విధానాన్ని ఎత్తివేశారని, గిరిజన భూ హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం, బ్యాంకు జాతీకరణ సీపీఐ పోరాట ఫలితంగా సాధించుకున్నామని అన్నారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నా పేదవాడు పేదవాడిగానే ఉన్నారు. దేశ సంపదను అంతా పారిశ్రామిక రాజకీయ నాయకులకు దోచి పెడుతున్నారే తప్పా అభివృద్ధి శూన్యం అన్నారు.

మండలంలోని మారుమూల ప్రాంతంలో ఉన్న చిన్న పిఆర్సీ తండా కొన్ని సంవత్సరాల క్రితం ఎంద్రపల్లి పంచాయతీలో చిన్న పిఆర్సి తండా ఐదు కుటుంబాలతో అటవీ భూమి తల్లి వడిలో పురుడు పోసుకో నీ నేటి 180 కుటుంబాలుగా ఆనాటి నుంచి ఈనాటి వరకు జీవనం సాగిస్తున్నారు. 1985లో ఆనాటి ప్రభుత్వం చిన్నపిఆర్సి తండావాసులకు అటవీ భూమి పట్టాలు ఇచ్చారు. సాధారణ జీవనం సాగిస్తున్నారు. అటవీభములో నివాసం ఉండడం వలన ఎటువంటి హక్కులు అనుభవించలేక నేటికీ నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అడవి నుంచి విముక్తి పొందాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి అభివృద్ధి పనులు చేసుకోవాలన్నా బోరు ఏర్పాటు చేసుకోవాలన్నా, రోడ్డుకు సైడ్ చిల్లకంపులు తొలగించాలన్నా,చిన్నపాటికాలువలునిర్మించుకోవాలన్నా, ఫారెస్ట్ అధికారులు అనుమతులు ఉంటేనే ఇక్కడ పని జరిగేది. అలాంటి పరిస్థితులు ఉన్న చిన్న పిఆర్సీ తండాకు అటవీ భూమి నుంచి రెవిన్యూగా విముక్తి కలిగించేలా చర్యలు అధికారులు చేపట్టాలని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పిఆర్సి తండావాసులు కమ్యూనిస్టు పార్టీ ఆశ్రయించి న్యాయం జరిగేలా మీ అండదండ కావాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంలోనే ఆదివారం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి మీ హక్కుల సాధన కోసం గిరిజనుల అభివృద్ధి కోసం పాటుపడే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా పార్టీ నాయకత్వం హామీ ఇచ్చారు.

ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ,సిపిఐ శాఖ కార్యదర్శి బి .మంత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపు వద్ద మందుబాబు హత్యాయత్నం

## ఊరి మధ్యలో మందు షాపు మూసేయాలని స్థానికులు ఆరోపణ



**మొగల్తూరు ఏప్రిల్ 6 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం మొగల్తూరు పంచాయతీ వెంపరోడ్లో లో ఉన్న మందు షాపు వద్ద మందుబాబులకు కిక్కు ఎక్కువ అయ్యి మద్యం షాప్ వద్ద మద్యం బాటిల్ కొనుగోలు చేసి ఆ బాటిల్ తో సహచరుడయిన శేరేపాలెం విల్లూరి కుమారబాబు పై విచక్షణ రహితంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడని స్థానిక ప్రజలు తెలియజేశారు. స్పందించిన స్థానికులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ వాహనం 108 కు ఫోన్ చేసి గాయపడిన వ్యక్తిని వాహనంలో స్థానిక నరసాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు దర్యాప్తు ప్రారంభించిన్నట్లు తెలియజేశారు. స్థానిక ప్రజల ఆరోపణల ప్రకారం ఊరి మధ్యలో ఉన్న మద్యం షాప్ ను ఊరు బయటకు తరలించాలని మందుబాబులు రాత్రి పగలు తేడా లేకుండా ఇల్ల మధ్యలో సంచరిస్తున్నారని సంబంధిత అధికారులు పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఈ వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు ఈ ఘటనపై స్పందించి ఊరి మధ్యలో ఉన్న మద్యం షాపును ఊరి బయటకు తరిమేయాలని స్థానిక ప్రజలు మహిళలు కోరుతున్నారు.

# అనాధ శవాల ఆత్మ బంధువు గుండ్రాతి మహేశ్వరయ్య





- అనాధ శవాలకు అంత్యక్రియలే లక్ష్యం
- 20 ఏళ్లగా 500 అనాధ శవాలకు దహన సంస్కారాలు
- శివాలయం ధర్మకర్త గుండ్రాతి మహేశ్వరయ్య
- ఒంటిమిట్ట మహేశ్వరయ్య గుండ్రాతి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 6:**

మనిషిగా పుట్టిన ప్రతి ఒక్కరికీ చివరి యాత్ర గౌరవప్రదంగా జరగాలి అన్న భావనతో, ఎటువంటి స్వలాభాపేక్ష లేకుండా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం తన జీవిత ధ్యేయంగా మార్చుకున్న వ్యక్తి గుండ్రాతి పుల్లయ్య మహేశ్వరయ్య. కడప జిల్లా ఒంటిమిట్టలోని స్థానిక చెరువు కట్టపై వెలసిన కాశీ విశ్వేశ్వర శివాలయం ధర్మకర్తగా ఆయన విశేష సేవలందిస్తున్నారు.

గత 20 సంవత్సరాలుగా సుమారు 500కి పైగా అనాధ శవాలకు దహన సంస్కారాలు నిర్వహించి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులు, పోలీసుల సహకారంతో ఎటువంటి హంగులు ఆర్భాటాలు లేకుండా, సమాజం ముందే గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించడం ఆయన ప్రత్యేకత.

సోమవారం ఒంటిమిట్ట కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన సందర్భంగా రామాలయం సమీపంలో ఒక అనాధ మృతి చెందగా, స్థానిక ఎస్సై వల్లపు శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి కిషోర్ కుమార్, వీఆర్వో అంజిబాబు, పంచాయతీ సిబ్బంది సహకారంతో మహేశ్వరయ్య వెంటనే స్పందించారు. తన సొంత ట్రాక్టర్ ద్వారా మృతదేహాన్ని తరలించి, సక్రమంగా అంత్యక్రియలు నిర్వహించారు.

ఆటో, ట్రాక్టర్ వంటి వాహనాలతో స్వయంగా మృతదేహాలను తరలిస్తూ, ప్రజల సమక్షంలో దహన సంస్కారాలు నిర్వహించడం ద్వారా ఆయనకు స్థానిక ప్రజల నుండి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా అనాధలకు, అభాగ్యులకు ఆశ్రయం కల్పించేందుకు శివాలయం వద్ద ప్రత్యేకంగా బాడీ ఫ్రిజ్‌ను ఏర్పాటు చేశారు.

భక్తులకు ప్రశాంత వాతావరణం కల్పించేందుకు ఆలయ ప్రాంగణంలో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించారు. మహిళల సౌకర్యార్థం మరుగుదొడ్లు, స్నానాల గదులు ఏర్పాటు చేయడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుతున్నారు.

ఇంకా దాతలు సహకరిస్తే అనాధలకు శాశ్వత ఆశ్రయం, వసతి కల్పించే దిశగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మహేశ్వరయ్య ఆకాంక్ష వ్యక్తం చేశారు. మానవత్వాన్ని మించిన మతం లేదని ఆయన సేవలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

# గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి రూ. 386 కోట్ల బడ్జెట్ కేటాయింపు : ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు

## సూరంపల్లిలో 'ప్రజా దర్బార్' నిర్వహించి, ప్రజల నుండి స్వయంగా అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే







**గన్నవరం నియోజకవర్గం,జనసముద్రం ప్రతినిధి సురేష్**

అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. సోమవారం గన్నవరం మండలం సూరంపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత సూరంపల్లి గ్రామంలో రూ. 21 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన శ్రీ గాంధీ మహర్షి ప్రాథమిక వ్యవసాయ సహకార పరిమితి సంఘం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు సులభంగా అందించడం ద్వారా సహకార రంగాన్ని బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కేంద్రం రైతులకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమంలో పాల్గొని, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వయంగా స్వీకరించారు. ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ 2026-27పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన 'బడ్జెట్ అవుట్‌రీచ్' కార్యక్రమంలో మాట్లాడుతూ, గన్నవరం నియోజకవర్గానికి ఈ ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ. 386 కోట్ల బడ్జెట్ కేటాయించినట్లు వెల్లడించారు. ఇందులో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధికి రూ. 82 కోట్లు, మహిళా మరియు శిశు సంక్షేమానికి రూ. 38 కోట్లు, విద్యారంగానికి రూ. 20 కోట్లు, పశుసంవర్ధక మరియు ఉద్యానవన శాఖలకు చెరో రూ. 9 కోట్లు కేటాయించామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో 'స్వర్ణాంధ్ర ఏ 2047' లక్ష్యంగా 15% వృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కృష్ణా జిల్లా ఆర్థిక వ్యవస్థలో గన్నవరం నియోజకవర్గం 19% వాటాను కలిగి ఉండటం గర్వకారణమని, వాణిజ్య సేవలు మరియు పశుసంవర్ధక రంగాల్లో నియోజకవర్గం ముందంజలో ఉందని తెలిపారు. 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేస్తూనే, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలకు భారీగా నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి షేక్ షాహిద్ బాబు, గన్నవరం మండల ఎంపీడీవో స్వర్ణలత, గన్నవరం మండల తాసిల్దార్ కె వి శివయ్య, గన్నవరం మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసి మోహన్, సూరంపల్లి గ్రామ పిఎసిఎస్ అధ్యక్షులు గొట్టిపూళ్ళ వీరబాబు, సూరంపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు పామర్తి సాంబశివరావు, మాజీ సర్పంచులు దేవరపల్లి కోటేశ్వరరావు, ఈలప్రోలు వాసు, ఎంపీటీసీ బాణావతు నీలిమ టిడిపి నాయకులుదొంతు చిన్న, రామినీడు బసవపూర్ణయ్య, తోట శ్రీనివాసరావు, మేడేపల్లి రమ, తులిమెల్లి ఝాన్సీ, జాస్తి శ్రీధర్, బండి భాస్కర్, ముద్రబోయిన శ్రీనివాసరావు, బోడపాటి రవికుమార్, మోదుగమూడి సత్యనారాయణ, అన్నే హరికృష్ణ, గొడ్డల్ల చిన్న రామారావు, చల్లగాలి సునీల్, చల్లగుల్ల సందీప్, నల్లూరు వెంకటరత్నం, కొసరాజు సాయిరాం, జొన్నలగడ్డ సుధాకర్, మల్లారెడ్డి కిషోర్, మొవ్వా వేణుగోపాల్, కొమ్మా రెడ్డి రాజేష్, కొల్లూరు చంద్రకాంత్, అట్లూరి శ్రీనివాసరావు, నందేటి తిరుపతయ్య, చిమట రవి వర్మ, పల్లి కార్తీక్, శ్రీనివాస రావు, రాంబాబు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 06: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మండల కేంద్రం లో అంగడి బజార్ చౌరస్తా వద్ద బీజేపీ జెండాను బీజేపీ డిండి మండల అధ్యక్షులు సింకర్ సైదాజీ ఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 46 వసంతాలు పూర్తిచేసుకుని 47 వసంతంలోకి అడిగెడుతున్న శుభసందర్భంగా పార్టీ శ్రేణులందరికి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ఏర్పడడానికి అంత్యోదయ అనే ఒక మూల సిద్ధాంతంతో 1980 వ సంవత్సరంలో ఏర్పడి నేడు దేశ ప్రజలందరికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలనే ఒక ముఖ్య ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ఏర్పడింది దానికి అనుగుణంగా ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్న గొప్ప ప్రజాస్వామ్య దేశం భారతదేశం అని కొనియాడారు. ఈ గొప్ప దేశంలో భారతీయ జనతా పార్టీ తన వంతు పాత్రగా పేద ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేయాలనే సంకల్పంతో నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ ఏటీ కృష్ణ,మాజీ ఎంపీటీసీ ఏటీ రాధిక, కందుకూరు సర్పంచ్ బర్పటి కొండల్,జిల్లా కౌన్సిల్ సభ్యులు వావిళ్ల అంజి యాదవ్,ఎలకుర్తి రమేష్,నల్లగంతుల వెంకటయ్య, పున్న దినేష్,గుజ్జరి గణేష్,కుంభం రామకృష్ణ,పట్టణ బీజేపీ అధ్యక్షులు సాయి గౌడ్, స్థానిక వార్డ్ మెంబెర్ మాదమోని అమృత్,గంగిడి రవీందర్ రెడ్డి, రాఘవ,దండేట్కార్ శ్రీను,తవిటి సందీప్,వావిళ్ల రెనయ్య,వావిళ్ల అంజి,ఏషామోని రమేష్,కటికర్ల అంజి,ఎదురు బాస్కర్,జింకా,వావిళ్ల శ్రీశైలం,సైదా, అజ్జు,కూరాకుల రెనయ్య,చింటూ తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram